Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 30 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 27-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైవ్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

## వందేమాతరం.. భారతీయతే

# మా నినాదం.. జయహో భారత్

**జనవరి 26న భారతదేశం 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనుంది. రిపబ్లిక్ డే వేడుకలకు మన దేశ రాజధాని ఢిల్లీ ముస్తాబవుతోంది. ఆ రోజు దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి.. తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించిన మహనీయులను.. స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను స్మరించుకుంటాం. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించింది.. మరి జనవరి 26న ఎందుకు రిపబ్లిక్‌డేగా జరుపుకుంటామో తెలుసుకుందాం..!దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన నుంచి భరతమాతకు 1947 ఆగస్టు 15న విముక్తి లభించింది. ఇక 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. కనుక ప్రతి ఏడాది అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటామని అందరికీ తెలుసిన విషయమే. నిజానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు ఆగి జనవరి 26 తేదీన రాజ్యాంగాన్ని అమలు చేసే రోజుగా ఎంచుకున్నారు. పిల్లలకి వారి హద్దులు గురించి ఇలా చెప్పండి**



లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. జలియన్‌వాలాబాగ్ ఉదంతం సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారు.అప్పటి వరకూ ఉన్న బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం (1935) రద్దు అయింది. జనవరి 26, 1950 నుంచి భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నిక కాగా.. డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది.రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యాయనం చేసి ప్రజాస్వామ్య విధానంగా రూపొందించారు. అనేక సవరణల అనంతరం 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల.. 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం గల దేశంగా ఖ్యాతి గాంచింది. ఖీమన రాజ్యాంగంలో కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పించారు. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని అందులో పొందుపరిచారు. వీటన్నింటకీ గుర్తుచేసుకుంటూ రాజ్యాంగం అమలులోకి చ్చిన రోజునే గణతంత్ర దినోత్సవం)గా జరుపుకుంటున్నామువ్యాపారం కోసం దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకుని... దేశంలోని అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పట్టుసాధించారు. అనేక రాజ్యాలు, సంస్థాలుగా ఉన్న భారతావనిని.. విభజించు పాలించు విధానం అవలంభించి.. అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకుపైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన మాన ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి.అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు.లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది.నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా.. మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు.జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. ఆ రోజున భారత్ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్ ఛైర్మన్‌ను నియమించారు.రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాం గాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది.భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ, అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఏడాది గణతంత్ర దినోత్సవం వేళ గణతంత్ర పరేడ్‌కు పోటీగా అదేరోజున సాగు చట్టాలకు వ్యతిరేకంగా భారీఎత్తున రైతుల పరేడ్ నిర్వహించడం గమనార్హం. ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రంలో రైతులు, కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆ రోజు స్వాతంత్ర్యం తెచ్చిందీ రైతులే.. ఈ 74 ఏళ్ల స్వతంత్ర భారతం యొక్క మనుగడను కాపాడుతున్నదీ రైతులే అని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు. ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వీదేశీ పాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.




## నారీశక్తి సైనిక సత్తా

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు
- పరేడ్‌లో ఉట్టిపడిన సాంస్కృతిక వైభవం ప్రగతిని చాటిన శకటాలు
- రాష్ట్రపతికి తొలిసారి మహిళా ఆర్మీ అధికారి శాల్యూట్ ప్రత్యేక ఆకర్షణగా ఐదువేల మంది గిరిజన, జానపద కళాకారుల ప్రదర్శన మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరైన ఇండొనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో అలరించిన త్రివిధ దళాల ప్రదర్శన

2

# పదేళ్లు నేనే సిఎం

- అర్ధరాత్రి నుంచే రైతు భరోసా
- భూమిలేని వ్యవసాయకూలీలకు రూ.12వేలతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాప్రతి నిరుపేదకు ఇందిరమ్మఇళ్లు, రేషన్ కార్డు త్వరలో
- సన్నబియ్యం పంపిణీ నాకు అండగా నా సోదరులు పనిచేస్తుంటే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాని దుస్థితి విపక్షనేతగా బాధ్యత లేనప్పుడు కెసిఆర్‌కు ఆ పదవి ఎందుకు?: సిఎం రేవంత్‌రెడ్డి చంద్రవంచలో నాలుగు పథకాలు ప్రారంభం, లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





**సత్యమేవ జయతే:హైదరాబాద్/నారాయణపేట/ కోస్గి:** పదేళ్లు రాష్ట్రానికి తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫామ్ హౌస్‌లో ఉండి గడీలు కట్టుకొని పాలన చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబానికే పదవులు దక్కాయి తప్ప మిగ తా వారెవరికీ దక్కలేదని విమర్శించారు. కేటీఆర్.. మీ ఇంట్లో అందరూ పదవులు తీసుకున్న రు.. ఏ పదవులు తీసుకోకుండా మా కుటుంబ స భ్యులు ప్రజల కోసం సేవ చేస్తున్నారు.. మా కు టుంబ స భ్యులు నాకు అండగా ఉంటే కళ్లలో ని ప్పులు పో సుకుంటున్నారు.. నేను నా కుటుంబం లో ఎవరికైనా పదవి ఇచ్చానా..?.మా కుటుంబ సభ్యులు ని స్వార్థంగా పనిచేస్తుంటే కేసీఆర్ కు టుంబం తప్పుపడుతుందోంది.. దోపిడికి మీలాగా మేం పోటీ పడం.. కష్టాల్లో ప్రజలకు తోడుగా నిలబడే నాయకత్వం మాది.. దోచుకునే నీతి మీది.. రాష్ట్రాన్ని దోచుకునేందుకు నా కుటుంబం లేదు అని అన్నారు.నియోజకవర్గం అభివృద్ధి కోసం సొంతంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టానని పునరుద్ఘాటించారు. కొండంగల్ నియోజకవర్గం నుంచి నాలుగు పథకాలు రాష్ట్రానికి అం కితం ఇస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు నా రాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఇందిర మ్మ ఇళ్లకు సంబంధించిన రూ. 11.80 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. 734 మందికి రైతు భరోసా చెక్కులను రేవంత్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం రోజున 4 సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్న రేవంత్ రెడ్డి ఏడాదికి ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు.

ఆదివారం కావడంతో రైతు భరోసా డబ్బు లు జమకావన్న ఆయన, అర్ధరాత్రి 12 దాటగానే రైతు ల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమవుతాయని వివరించారు. భూమి లేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని, వారి కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తీసుకువచ్చామని రేవంత్ వివరించారు. కూలీ పనిచేసే పేదలకు ఆ పథకం కింద రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ఒక్క సంతకంతో

# పదేళ్లు నేనే సీఎం





దేశమంతటా
రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకే విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, అలా చేసిన రాష్ట్రం మరొకటి లేదని వివరించారు. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో హామీలు నెరవేర్చామని రేవంత్ రెడ్డి వివరించారు. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం రైతుకు కాంగ్రెస్‌కు మధ్య ఉందని రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

రైతులకు ఉచిత కరెంట్‌ను మొదట అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, దేశమంతటా రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కారేనని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగాఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను చంద్రవంచ గ్రామంలో ప్రారంభిస్తున్నామన్నారు. స్వాతం త్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు కొడంగల్‌నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కష్టపడి తనను ఎమ్మెల్యే గా ఎన్నుకుంటే సోనియా గాంధీ నన్ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా నియమించారని, ముఖ్య మంత్రి అయ్యాక కొడంగల్ కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్నానన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారని, యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారన్నారు. ఆనాటి ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు. ఆగస్టు 15న 22.50 లక్షల రైతులకు21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశామని, మొదటి విడత రైతు భరోసాలో భాగంగా దాదాపు 7 వేల కోట్ల రూపాయలనురైతుల ఖాతాలో వేశామన్నారు.

**ఏడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు :**

దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి ఏడాదిలోనే 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50 లక్షల పేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, 120 కోట్ల ఆడబిడ్డలు 13 నెలలుగా ఆర్టీసీ లోమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేశారన్నారు. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీకి 4000 కోట్లు ప్రభుత్వం చెల్లించిదని చెప్పారు. పేదలను ఇంకా ఆదుకోవాల్సిన అవసరం ఉందని, గతంలో రైతు భరోసా సాయం రూ. 5000 ఉంటే ఈ సారి ఎకరానికి ఏడాదికి రూ.12 వేలకు పెంచామన్నారు. ప్రతి ఏడాది 20 వేల కోట్ల రూపాయలను

70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రైతులకు చెల్లిస్తామన్నారు. రాత్రి 12 గంటల తర్వాత ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి ఆరు వేల రూపాయల రైతు భరోసా సొమ్ము పడుతుందన్నారు. రాష్ట్రంలోని లక్షలాది రైతులను ఆదుకోవడం కోసం చంద్రవంచ గ్రామం నుంచి రైతు భరోసా ను ప్రారంభిస్తున్నామని, నా పాదయాత్రలో అనేక మంది భూమి లేని పేదలు తమకు సాయంఅందించాలని కోరారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలను చెల్లిస్తామని, 10 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా ఆదుకుంటామన్నారు. రాత్రి 12 గంటల తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు.

**కొడంగల్‌లో 3,500 ఇందిరమ్మ ఇళ్లు**

ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని, 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఒక్క కొడంగల్ లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగామన్నారు. కొడంగల్ కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్ కు కడుపు మండి సీబీసీఐడీ విచారణ వేశారని, కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 31 వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని, కొడంగల్ లో ప్రతి పేదవాడిని ఇంటిని వాడిని చేసే బాధ్యత మీ సోదరుడి గా తీసుకుంటానన్నారు. వచ్చే నాలుగేళ్లలో 15 నుంచి 20 వేల ఇళ్లు కొడంగల్ లో ఇస్తామని, 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్ కు, అమెరికాలో చదివి వచ్చిన కేటీఆర్ కు కనీసం పేదలకు రేషన్ కార్డుఇవ్వాలన్న జ్ఞానం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తామన్నారు. రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు అని, గత పదేళ్లు గాకొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.

గ్రామ సభ లు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని, గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులనుచూశారా అని సీఎం ప్రశ్నించారు. ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలనే అధికారులను గ్రామాలకు పంపించామని, ప్రజల దగ్గరకే ఈ రోజు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారన్నారు. ప్రజలే రాజులు, పాలకులు..తమ ప్రభుత్వంలో ముఖ్యమంత్రైనా , మంత్రి అయినా ప్రజల దగ్గరకే వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చామని చెప్పారు. గ్రామ సభల్లో

అక్కడక్కడ గందరగోళం సృష్టిస్తున్నారని, కొంతమందిని ఉసిగొల్పి చిల్లర మల్లరపంచాయతీలు పెడుతున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉంటాం..వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తామన్నారు. చెప్పింది చేసి చూపిస్తామని, కాశేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించామని, సన్నవడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామన్నారు. పదేళ్లు అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తి కాలేలదని, కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదన్నారు. కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్ల లో కట్టె పెడుతున్నారని, గత పాలకులు ఫామ్ హౌస్ లు, వాళ్ల సంపాదన తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే వారి మనుగడ ఉండదని అడ్డు పడుతున్నారన్నారు.

**ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ రాకపోతే ఏమనాలి**

13 నెలల్లో ఒక్క రోజైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ రాకపోతే ఏమనాలన్నారు. ఆయనకు బాధ్యత లేదా..?. బాధ్యత లేకపోతే ఆయనకు పదవి ఎందుకు ..? అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో పరిశ్రమల కోసం1300 ఎకరాల భూసేకరణ చేశామని, ఇక్కడ ప్రజలను ఆదుకోవాలని పరిశ్రమలు తీసుకు వస్తుంటే అధికారులపైనా దాడులు చేయించారని ఆరోపించారు. ఎప్పటికీ మనం వెనుకబడే ఉండాలా..? కొడంగల్ యువకులు ఇంకా లుంగీలు కట్టుకు బస్టాండుల్లో తిరగాలా%ౌ%కొడంగల్ కు మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, జూనియర్‌కాలేజీలు వద్దా?..కేసీఆర్, ఆయన మనుషులు కొడంగల్ అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. ప్రతి లబ్దిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయన్నారు. 22,500 కోట్ల తో 4 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం. వ్యవసాయ యోగమైన భూములకు మార్చి 31 లోపు రూ. 10 వేల కోట్లు రైతులకు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు అందిస్తామని చెప్పారు. వలస పోయిన కుటుంబాలు కూడా సొంతూరులో రేషన్ కార్డులు తీసుకోవాలని, దావోస్ నుంచి లక్షా డైబ్బై ఎనిమిది వేలకోట్ల రూపాయలపెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చామని స్పష్టం చేశారు.

# నారీశక్తి.. సైనిక సత్తా





న్యూఢిల్లీ : భారత 76 గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో మనదేశ సైనిక పాటవం, ఆయుధ శక్తి సు స్పష్టమైంది. కర్యవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో భారతీయ సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతితో పాటు, వివిధ రంగాల్లో సాధించిన ఘన విజయాలు ఇండోనేషియా ప్రెసిడెంట్ ప్రబో వో సుబియాంతో సమక్షంలో తేటతెల్లం అయ్యా యి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాంప్రదాయ గు ర్రపు బగ్గీలో ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతోతో కలిసి కర్తవ్య పథ్ చేరుకున్నారు. రాష్ట్రపతికి, సుబియాంతోకు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఘన స్వాగతం ప లికారు. త్రివిధ దళాల అధిపతులు, దౌత్య ప్రతినిధులు, సీనియర్ అధికారులు పెద్దఎత్తున ఆదివారంనాటి రిపబ్లిక్ డే పరేడ్ కు హాజరయ్యారు. వారికి విమాన శ్రేణి, త్రివర్ణపతాకం రెపరెపలాడుతుండగా, హెలికాప్టర్లు స్వాగతం సమర్పించాయి.

%మొదట్లో దేశం వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన దాదాపు ఐదువేల మంది గిరిజన, జానపద కళాకారులు కనువిందు చేస్తూ,దాదాపు 45 విభిన్న నృ త్య రూపాలను ప్రదర్శించారు. అతిథులను అలరించారు. సంగీత నాటక అకాడమీ ఆవిష్కరించి న 'జయతి జయ మమ భారతం' అనే సాంస్కృతిక కార్యక్రమం 11 నిముషాల పాటు సాగింది. గిరిజన మహా నాయకుడు బిర్సా ముండాకు నివాళు లర్పిస్తూ దేశ సాంస్కృతి, సంప్రదాయాలకు అ ద్దంపడుతూ ఈ ప్రదర్శన సాగింది. ప్రయాగ్ రాజ్ లో ఘనంగా జరుగుతున్న మహాకుంభ మేళాను గుర్తు చేస్తూ ప్రత్యేక శకటాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోటి కొప్పాక బొమ్మలతో కూడిన శకటం, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రత్యేక శకటాలు, కేంద్ర మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేసిన శకటాలు వరుసగా అలరించాయి. బుద్ధ భగవాను ని చిత్రంతో బీహార్ శకటం, కేంద్ర పునర్వినియో గ ఇంధన మంత్రిత్వశాఖ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అనంతరం భారత రక్షణదళం పాటవ ప్రదర్శనలో బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ తో సహా అస్త్ర సంపద, ఆర్మీ యుద్ధ పర్యవేక్షన వ్యవస్థ సంజయ్, డిఆర్ డీఓ రూపొందించిన ఉపరితలం నుంచి ఉపరితలంపై ప్రయోగించే ప్రళయ్ వ్యూహాత్మక క్షిపణులును తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించారు. టి -90 భీష్మ యుద్ధ టాంక్ లు, ఆయుధ వాహక వాహనం శరద్, నాగ్ శిక్షణి వ్యవస్థ, రాకెట్ లాంచింగ్ వ్యవస్థ అగ్నిబాట్, బజ్ రంగ్, ఇతర ప్రత్యేక వాహన శ్రేణి పరేడ్ లో సాగాయి. ఈ రిపబ్లిక్ దినోత్సవ థీమ్ స్వర్ణిమ్ భారత్, విరాసత్, వికాస్‌ను ప్రతిబించిచే ప్రరదర్శన కర్తవ్యపథ్ లో సాగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం కూడా ఈ ఉ త్సవాలలో ప్రతిబింబించింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదిస్తే,, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. సారే జహాసే అచ్చా.. అన్న గీతాన్ని వివిధ వాద్యాలతో వాయిస్తుండగా 300 మందికి పైగా సాంస్కృతిక కళాకారులు అతిథులను అలరిస్తూ.. పరేడ్ గా సాగారు. కార్గిల్ యుద్ధవీరులు- ఇద్దరు పరమ్ వీర్ చక్రా అవార్డు గ్రహీతలు, సుబేదార్ మేజర్, రిటైర్డ్ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యా దవ్, సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్, అశో క్ చక్ర అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కల్నల్ జస్ రా మ్ సింగ్ ఈ పరేడ్‌లో పాల్గొనడం విశేషం. చివ ర్లో కెప్టెన్ అశిష్ రాణా నాయకత్వంలో డేర్ డెవి ల్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కెప్టన్ డిం పుల్ సింగ్ భట్టి ఆధ్వర్యంలో మరో ప్రదర్శన సాగింది.

## దావోస్ ఒప్పందాలతో మనవైపే ప్రపంచం చూపు

%తెలంగాణ పారిశ్రామికఅభివృద్ధికి మరింత ఊతం

ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రసంస్కృతికి పెద్దపీట

కర్షకులకు, కూలీలకుభరోసా గణతంత్ర వేడుకల్లో

గవర్నర్ జిష్ణుదేవ్ ప్రసంగం

ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

వేస్తోంది కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది

వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక

వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ %-% పరేడ్ గ్రౌండ్స్‌లో త్రివర్ణ పతాకాన్ని

ఆవిష్కరించిన గవర్నర్



హైదరాబాద్ : సాంస్కృతిక వారసత్వంతో, ప్రజాస్వామ్య ఆచారాలతో తెలంగాణ ముందుకు వెళు తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, తక్షణ అవసరాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. దావోస్ ఒప్పందాలతో రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. దావోస్ శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందాలు రూ.1,78,950 కోట్ల విలువైన పెట్టుబడులను తీసుకువచ్చాయని వెల్లడించారు. ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఔషధాలు, స్థిరమైన అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణ ఖ్యాతిని పటిష్టం చేశాయని తెలిపారు. ఈ ప్రయత్నాలు 49,500 ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని ముందుకు తీసుకెళతాయని ఆకాంక్షించారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సి, సిఎస్ శాంతికుమారి, డిజిపి జితేందర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ, డా.బి.ఆర్. అంబేడ్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగం దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధికి మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రివర్గ సహచరులకు, శాంతిని ప్రేమించే, కష్టపడి పని చేసే తెలంగాణ ప్రజలకు, దేశ పౌరులందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు.


ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిందని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిందని, సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందని స్పష్టం చేశారు. ఆదివారం నాలుగు పథకాలను ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి దిశగా అడుగులు వేసే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అని గవర్నర్ హామీ ఇచ్చారు.తెలంగాణ వృద్ధికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇప్పటికీ కీలకమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ స్థిరమైన పట్టణ రవాణాను నిర్ధారిస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం కనెక్టివిటీ రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళతాయని చెప్పారు. వ్యాపారం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా, రాష్ట్రం పారిశ్రామిక నైపుణ్యంలో అగ్రగామిగా మారడంతో పాటు, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూనే ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, ఫార్మా పరిశ్రమలలో జిసిసిఎస్ కేంద్రంగా మారిందన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన దార్శనికతను కూడా ప్రారంభిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను రూపొందించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన, నమ్మకమైన, సరసమైన విద్యుత్తును అందించడానికి ప్రయత్నిస్తూనే రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఇందులో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కూడా ఉందని తెలిపారు. ఇది తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. నాల్గవ నగరంలో విశాలమైన 200 ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఏఐ నగరాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజా కవి అందె శ్రీ రాసిన ప్రసిద్ధ గీతం 'జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించబడిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని చెప్పారు. అలాగే గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, డాక్టర్ అందెశ్రీ, గోరేటి వెంకన్న,జయరాజు, సుద్దాల అశోక్‌తేజ, ఎక్కా యాదగిరి రావు, పాశం యాదగిరిలను గౌరవించుకుని, వారికి రూ.కోటి నగదు బహుమతితోపాటు ఫ్యూచర్ సిటీలో 300 గజాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో గత ఏడాది వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించడంలో తెలంగాణ గొప్ప ఘనతను సాధించింది అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని వెల్లడించారు. ఆర్థిక భారాలను తగ్గించడానికి 27 రోజుల్లోనే 2 లక్షల రూపాయల పంట రుణ మాఫీని అమలు చేసిందని స్పష్టం చేశారు. పంట రుణ మాఫీ ప్రయోజనం 25 లక్షల 35 వేల 934 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. రైతు భరోసాతో ఏటా ఎకరానికి రూ.12,000 పెంచిన ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి పెట్టడానికి భరోసా ఇస్తుందన్నారు.తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించడం ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి శిక్షణను అందించడం సాధ్యమవుతుందన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే వారిని ప్రోత్సహించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సంవత్సరం బిసిల సంక్షేమం కోసం రూ. 9200 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు మొదలైన ఆరు పరివర్తన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.సంక్షేమం, ఆహార భద్రత, గృహనిర్మాణం వంటి బహుళ రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిరాశ్రయులైన, అర్హత కలిగిన కుటుంబాలు ఇళ్ళు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2024 -2025లో రూ.22,500 కోట్ల బడ్జెట్‌తో 4,50,000 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 'ఎక్కడైతే మనస్సు భయం లేకుండా ఉంటుందో, తల ఎత్తుకుని ఉండగలమో, ఎక్కడైతే స్వేచ్ఛగా జ్ఞానాన్ని సముపార్జించగలమో, నాలుగు గోడల మధ్య ప్రపంచం ముక్కలుగా విడిపోదో' అన్న స్ఫూర్తిని పొందాలని తెలిపారు. ఠాగూర్ చెప్పిన ఈ వ్యాఖ్యలు సమైక్య, సమ్మిళిత, ప్రగతిశీలమైన తెలంగాణ రాష్ట్ర దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

సత్యమేవ జయతే



## సొంతగూటికి చేరుకున్న మాజీ సర్పంచ్



**సత్యమేవజయతే నాగల్‌గిద్ద** మండలం కుబతాండ తాజా మాజీ సర్పంచ్ సక్కుబాయి కిషన్ నాయక్ గారు కాంగ్రెస్ పార్టీని వీరి సొంత పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీలో గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ రాజు, 5వ వార్డ్ మహిళా నాయకురాలు సుజాత, యువ నాయకులు బసవరాజ్, బంగారు రాజు, మల్లేష్, గౌరీ ప్రసాద్, విజయ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**సత్యమేవ జయతే:మెదక్** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆమె రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం లావణ్య రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,మామిళ్ళ ఆంజనేయులు, భీమరి కిషోర్, ఆర్ కే. శ్రీనివాస్ జయరాజ్,యశోద, గాయత్రి, సులోచన, మెదక్ పిఏసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి,జుబేర్,మాజీ కౌన్సిలర్లు చంద్రకళ,మాయ. మల్లేశం, సలాం, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాతకు పురస్కారం.



**రేగోడు సత్యమేవ జయతే.** రక్తదానమే ప్రాణదానమని నలుగురికి తెలియజేస్తూ నేను సైతం అంటూ ఇప్పటివరకు 35 సార్లు రక్తదానాన్ని చేసిన రేగోడు మండలం టి లింగంపల్లి గ్రామానికి చెందిన సామజిక సేవకులు, జర్నలిస్ట్ యువకులు శాంరాయినోళ్ళ సంతోష్ రావు కి ఉత్తమ బ్లడ్ డోనర్ పురస్కారం దక్కింది. ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రక్త దాతగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 32 సార్లు రక్తాన్ని, 3 ప్లేట్లెట్స్ అందజేశానని. తెలిపారు. తనకు ఈ పురస్కారం దక్కడానికి సహకరించిన తోటి రక్తదాత లైన మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం

### ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**సత్యమేవ జయతే-సంగారెడ్డి** నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో ఆదివారం సంఘం కార్యాలయం ముందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకాశ వేణి, వీరన్న, గౌరవ అధ్యక్షులు దత్తు నాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం నాయి, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, కోశాధికారి శేఖర్ నాయి, కార్యదర్శి మురారి నాయి, ఉప కోశాధికారి స్వాగత్ ప్రభు, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, యూత్ ప్రధాన కార్యదర్శి రాము, ప్రచార కార్యదర్శి నితిన్, వీరభద్ర అంజయ్య, అనిల్, శ్రీనివాస్, సంగమేశ్వర్, కుమార్ పాల్గొన్నారు.

## ఖమ్మం ఎస్బిఐ బ్యాంకు ఆవరణలో

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్యమేవ జయతే -ఖమ్మం** ఖమ్మంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ జిల్లా పరిషత్ శాఖ ఖమ్మం, ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవం వేడుకలుఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆవరణలో లోని అంబేద్కర్ గారి మరియు గాంధీ గారి విగ్రహాలకు పూలమాలలు వేసారు. భారతీయ స్టేట్ బ్యాంక్, జిల్లా పరిషత్ శాఖ మేనేజర్ మరియు ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ షైక్ ఇబ్రహీం గారు జాతీయ జెండా ను ఎగరవేశారు . ఈ కార్యక్రమం లో ఎస్బిఐ, ఎఫ్ ఐ,మేనేజర్ మరియు ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ శివ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది, మరియు ఖాతాదారులు కార్యక్రమంలొ పాల్గొనడం జరిగింది.

# సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్థవంతంగా కృషి







### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ స్టేడియంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్యమేవ జయతే:మెదక్** నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం, జిల్లా కేంద్రంలోని మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారు లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎస్పీ ఉదయ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ నగేష్ కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన,గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాధ్యత అని అన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువద్దన్నారు సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నానని వివరించారు. ఈ సందర్భముగా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలిస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నులుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ





### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన కలెక్టర్

**సత్యమేవజయతే:మెదక్** పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా కలెక్టర్ ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి బాలనగర్ గ్రామ ఎంపిక కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు నిర్ణయం తీసుకున్నాడం జరిగింది అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆహర్నిశలు పనిచేస్తుందని నూతనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నిరంతర ప్రక్రియ కొనసాగుతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజనవరి 26న మండలానికి ఒక గ్రామంలో

## నాలుగు పథకాలు ప్రారంభయు- కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి కీలక



**(సత్యమే జయతే):** తెలంగాణలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నాలుగు పథకాల ప్రారంభంపై జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన ఒక గ్రామంలో జనవరి 26న ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయాలని చెప్పారు. ఆ గ్రామాల్లోని అర్హులైన వారందరికీ ఈ నాలుగు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు 26వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ పథకాల అమలు కోసం ప్రతి గ్రామంలో 4 అధికారుల బృందాలను నియమించాలని చెప్పారు. తహశీల్దార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం రేషన్ కార్డుల జారీని నిర్వహించాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (%వీణూ%) ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షించాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి.. డిప్యూటీ తహశీల్దార్ లేదా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో పాటు రైతు భరోసాను పర్యవేక్షించాలని తెలిపారు.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో బృందం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పర్యవేక్షించాలని చెప్పారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి సన్నాహాలు ఈ సాయంత్రం ప్రారంభించాలని సీఎస్ శాంతి కుమారి సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. ప్రతి పథకానికి లబ్ధిదారుల జాబితాను గ్రామ సమావేశాలలో ప్రముఖంగా ప్రదర్శించాలని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభించబడుతున్న ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక మండల అధికారిని ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని కూడా ఆమె ఆదేశించారు. అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## సంగారెడ్డి జిల్లాలో బెస్ట్ కార్యదర్శి అవార్డు అందుకున్న శివన్నగూడెం పంచాయతీ కార్యదర్శి ప్రసన్న

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** కొండాపూర్ మండలంలోని శివన్నగూడ గ్రామంలో గత కొంతకాలంగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న ప్రసన్న తన సహృదయంతో గ్రామంలో నర్సరీలో ఏర్పాటు విషయంలో గాని పార్కు ఏర్పాటు విషయంలో గానీ గ్రామంలో మిషన్ భగీరథ నీటి విషయంలో కానీ, అదేవిధంగా గ్రామంలో ప్రతి గల్లీలో ఇక్కడ పడితే అక్కడ చిత్త వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా కన్వర్షన్ చేసి గ్రామంలో ఉన్నటువంటి అందర్నీ తమ్ముడిలా పెద్దవాళ్ళను అన్నలా అవ్వలను తన తల్లిదండ్రులుగా భావించి అందరితో మంచిగా ఉండి గ్రామానికి ఎంతో మంచి పేరు తీసుకువచ్చింది. అందుకు తగ్గట్టుగానే జిల్లా కలెక్టర్ ఆమె సేవలను గుర్తించి ఆదివారం 26 జనవరి నాడు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించినటువంటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమెకు బెస్ట్ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకోవడం గర్వకారణంగా భావిస్తున్నామని శివన్నగూడ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ పథకాలు...

# ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్

**ప్రభుత్వ పథకాలు...**
**ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**- నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం హర్షనీయం**
**- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చారిత్రాత్మకంగా నిలుస్తుంది**
**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**
**- ఘనంగా 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో త్రివర్ణపతాకాని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**

**సత్యమేవజయతే:మెదక్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలు అన్ని ప్రతిఒక్క లబ్దిదారులకు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్యఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. మెదక్ పట్టణంలోని స్థానిక రాందాస్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పథాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నాల్గు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం హర్షనీయం అని ఆయన అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకంగా నిలవనున్నట్లు ఆయన వర్ణించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అవుసుల భవాని,



మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, అరునార్తి వెంకటరమణ, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, మెంగని విజయలక్ష్మి, రాగి అశోక్, షమీ, మాజీ కౌన్సిలర్ లు బట్టి సులోచన, జ్యోతి క్రిష్ణ, హరిత, స్వరూప, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, దాయర రవి, మంగ మోహన్ గౌడ్, దేవుల, గాడి రమేశ్, గూడూరి క్రిష్ణ, గూడూరి శంకర్, లల్లూ, మున్నా, అహ్మద్, బట్టి సాయి, భూపతి యాదవ్, సాదిక్, ఉమర్, లింగోజి, షమి, పద్మ మనోజ్ కుమార్, డిజె రితీష్, ముజీబ్ రాజా, అశోక్ రెడ్డి, మందుగుల గంగాధర్, సూఫి, ప్రభాకర్, మంగ రమేశ్, కొండ శ్రీను, తొడుపునూరి రామక్రిష్ణ, వెంకటనారాయణ, నాగరాజు, అమీర్, షఫీ, ముజాంబిల్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, శ్రీనివాస్ చౌదరి, మొండి పద్మారావు, ప్రవీణ్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలి... లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరుపున ఉద్యమిస్తాం

## -సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్

**సత్యమేవ జయతే-సదాశివపేట** సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో ప్రజాపాలన 4 సంక్షేమ పథకాల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు...

రైతు రుణమాఫి పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను నిలదీశారు... జిల్లాలో రైతు రుణమాఫీ చెక్కు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేస్తే రైతుల ఖాతాలో ఎందుకు జమ కాలేదు అని అధికారులను ప్రశ్నించారు... కొంత మంది రైతులకు అయ్యింది కొంత మంది రైతులకు కాలేదు సార్ అని అధికారులు బదులు ఇచ్చారు... పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు... ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ...౧- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి ....

౧- ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి.. వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ. 12వేలు ఇవ్వాలి...ః 1 గుంట భూమి ఉన్న వారికి రూ. 250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ. 12వేలు వస్తున్నాయి. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడు....౧-




రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలి...ః ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీలో జాబ్ కార్డ్ ఉన్నవారందరికీ వర్తించే విధంగా పునరాలోచించాలని కోరినారు... అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి...ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది....

# సీఎం కప్పును అందుకున్న ఆత్య పాత్య అసోసియేషన్







**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సీఎం కప్ సంగారెడ్డి జిల్లా అత్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐబి స్టేడియం లో జరిగిననటువంటి సీఎం కప్పులో లో పాల్గొని అండర్ 17 ఇయర్స్ బాయ్స్ 3%తీఎ% ప్లేస్ అండ్ గర్ల్స్ 1%ర్% ప్లేస్ విజయాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా అసోసియేషన్ ప్రసిడెంట్ విజయ్ నాయక్ జనరల్ సెక్రెటరీ ప్రకాష్ జాయింట్ సెక్రటరీ వశిరం ట్రాసరి సురేష్ గారు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఆదివారం రోజు 26 జనవరి లో పారేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేస్ . టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారి చేతుల మీదుగా సన్మానం విత్ సర్టిఫికెట్ మొమెంటోస్ తో సత్కరించారు. పేరిని సత్కరించడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కన్నుమూత



హైదరాబాద్:జనవరి 26మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్. సత్యనారా యణ ఈరోజు మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారా యణ.. సంగారెడ్డిలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. సత్యనారాయణ కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 2007లో గెలుపొందారు. 2008లో తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీఎస్‌పీఎస్సీ టీఎస్పీఎస్సీ మెంబర్ గాను పని చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్న లిస్ట్ ఆర్. సత్యనారాయణ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, శాసనమండలి సభ్యుడిగా సత్యనారాయణ చేసిన సేవలు తెలంగాణ సమాజం మరిచిపోలేనివి అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



**సత్యమేవ జయతే -హైదరాబాద్** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన క్యాంప్ ఆఫీస్‌లో(మినిస్టర్ క్వార్టర్స్) ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ మంత్రి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
దేశ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో "76వ గణతంత్ర దినోత్సవం" సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రామ్ సింగ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,తాలూకా కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, జిల్లా కోషన్స్ సభ్యులు అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ శెట్కార్, విట్టల్,ముజామిల్, కోఆప్షన్స్ సభ్యులు గోపాల్, ఉబేద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, అడ్వకేట్ లక్ష్మణరావు,పట్టణ నాయకులు అంబదాస్, కొమ్ము శేఖర్, అబ్బు పటేల్, సాయి యాదవ్, సతీష్, మచ్చేందర్, నర్సింలు, విట్టల్, కృష్ణారెడ్డి, హైమద్ సమీర్ అలీ, ఈశ్వర్, మాజీ సర్పంచ్ సాయిలు,కిషన్,మాజీ ఎంపీటీసీ రాజు,నాయకులు లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, సలీం, సంతోష్, అంజిరెడ్డి, శరణప్ప, కేశన్న, శివకుమార్, సాయిలు, ప్రసాద్, దత్తు కురుమ,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.
సత్యమేవ జయతే -సంగారెడ్డి

## ఆర్.సత్యనారాయణమాజీ ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమకారుడు, జర్నలిస్టు ఆర్.సత్యనారాయణ మృతి పట్ల సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గ సంతాపం వ్యక్తం



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇంకా ఐదు సంవత్సరాల పదవి కాలం ఉండగానే రాష్ట్ర సాధన కోసం తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని గుర్తు చేస్తూ...

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

సంతాపం వ్యక్తం చేసిన వారు మాజీ సి డి సీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మామిళ్ళ రాజేందర్ రెడ్డి అక్కిం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి మందుల వరలక్ష్మి మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు తెలిపారు

## నారాయణఖేడ్ మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే




**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా పురపాలక సంఘం నారాయణఖేడ్ మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు

## ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బహుమతి వితరణ



**సత్యమేవ జయతి నారాయణఖేడ్**నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో టీఎంఆర్ఈఐఎస్ బాలికల గురుకులంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా నాలుగు బ్యాటరీలు, ఇన్వయిటర్ మరియు టీవీని ఆదివారం బహుమతులుగా అందజేసినట్లు కమిటీ బాధ్యులు మైనోద్దీన్ ఖురేషి,తాహేర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని,బాలికలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాద్యులు సుబూర్, యునూస్,ఖాజా మియా,హఫీజ్,షఫీ ఖురేషి,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

సోమవారం 27 జనవరి 2025

## బహుమతులు అందజేత





**సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి** కౌడిపల్లి: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండలం లోని రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల క్రితం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఇట్టి ఆట పోటీలకు రాయిలపూర్ మాజీ సర్పంచ్ కుర్మశేకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ లు సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాయిల పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, సంతోష్,నర్సింలు, రాజేశ్వరరావు, వెంకటేష్, యువకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీకి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మహిళా నాయకురాలు గీతారెడ్డి, యువ నాయకులు అశోక్ రెడ్డి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

## యువతకు ప్రేరణగా నిలుస్తున్న ఏలియా




**సత్యమేవ జయతే- కోహీర్** సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ ఇంటర్నేషనల్ వ్యాక్సిన్ యూనివర్సిటీలో సీసీ కెమెరా ఇన్చార్జిగా పనిచేస్తూ.. తన ఉన్నతమైన వ్యక్తిత్వం, ఆదర్శ భావాలతో ఏలియా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని యూనివర్సిటీ మేధావుల బృందం ఏలియా ను అభినందించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏలియాను ఘనంగా సన్మానించిన యూనివర్సిటీ బృందం ఆయన ఉన్నతమైన వ్యక్తిత్వ విలువలను కొనియాడారు. ఏలియా సన్మాన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఏలియా క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలిచాడని, నిరంతరం వృత్తిపట్ల అంకితభవంతో పనిచేస్తూ.. తనకు అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేస్తారని కొనియాడారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వినియోగం మన జీవన ప్రయాణంలో బాగామైందని, ముఖ్యమైన వినియోగ పరికరమైన కంప్యూటర్ లో.. ఏలియా వ్యాక్సిన్ యూనివర్సిటీ వంటి ప్రఖ్యాతిగాంచిన సంస్థలో సిసి ఇన్చార్జిగా పనిచేస్తూ తన అద్భుతమైన నైపుణ్యానికి గాను బహుమానం సాధించడం యూనివర్సిటీకే గర్వకారణం అన్నారు. యువత ఏలియా ను ప్రేరణగా తీసుకొని కంప్యూటర్లో నైపుణ్యాన్ని సాధించి, ఏలియా వలె దేశానికి సేవ చేయాలని యూనివర్సిటీ బృందం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు ఏలియాను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.

## వీర నారి మణుల కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సత్యమేవ జయతే -ఖమ్మం ఖమ్మంలోని వీరనారి మణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ ప్రసూతి వైద్యులు స్వర్ణ కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల కారణంగా లభించిన దేశ స్వాతంత్రం , రాజ్యాంగం అమలులో వచ్చిన రోజును పురస్కరించుకొని జరుపుకునే వేడుకలు మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా, నాయకులు జ్యోతి , లక్ష్మి, త్రివేణి ,భవాని, స్పందన, కవిత, జా న్ బీ, వివిధ సంఘాల నాయకులు పెద్దపా క నాగభూషణం , రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య , అఖిల్ , శ్రీనివాస్ , వెంకటనారాయణ , రమేష్ , వీరన్న , ప్రకాష్ , పగిడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. లి


# దుబ్బాక సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 76.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...





జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి,దుబ్బాక నియోజకవర్గం%జూ=% క్యాంపు కార్యాలయంలో ఈరోజు జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొంగరి రవి మాట్లాడుతూ...భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు... రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు... రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వహిస్తూ మనమంతా దేశ అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు...ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పలు మండలాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ఉత్తర్వులు జారీచేసిన ఎమ్మెల్యే కోట లక్ష్మి కాంతారావు





**సత్యమేవ జయతే -మద్నూర్** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోమద్నూర్ మండలం రాచూర్,జుక్కల్ మండలం బంగారుపల్లి, పెద్ద కొడప్గల్ మండలం చిన్న తక్కడపల్లి, పిట్లం మండలం హస్నాపూర్, నిజాంసాగర్ మండలం సుల్తాన్ నగర్ గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు మంజూరైన పథకాల ఉత్తర్వులు అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు..సంక్షేమ పథకాలు ప్రారంభించి పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి సుల్తాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు..

## సూరారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు



### -విద్యార్థిని విద్యార్థులచే 300 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన

**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సూరారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.విద్యార్థులచే మువ్వన్నెల జెండాను 300 మీటర్లు అయిన జెండాను వీధి వీధినా వాడవాడలా విద్యార్థులు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో తిరుగుతూ... అందర్నీ అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి,అమ్మబడి చైర్మన్ అనిత,పర్యావరణవేత్త కోలా రవీందర్ ముదిరాజ్,నరేందర్ రెడ్డి, సామాజిక కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజే గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామని చెప్పారు.రాజ్యాంగంలోని 400 పైగా షెడ్యూలు ఉన్నాయని రాజ్యాంగాన్ని మనం తెలుసుకోవడం ద్వారా మనం ఎలా జీవించాలి ఎలాంటి చట్టాలు ఉంటాయి అనే విషయాలు రాజ్యాంగం ద్వారా తెలుసుకుంటామని ప్రధానోపాధ్యాయులు వివరించారు.
రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులు కూడా ఉన్నాయి కానీ అందరూ హక్కుల గురించి అడుగుతున్నారు కానీ ప్రాథమిక విధులు కూడా పాటిస్తేనే దేశం ప్రజలు బాగుంటారని వివరించారు.కోలా ర%జూ%వీందర్ మాట్లాడుతూ....ప్రతి ఒక్క విద్యార్థి కూడా చిన్ననాటి నుండి పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్లాస్టిక్ ను ఇంట్లోకి రానివ్వకుండా కుటుంబ సభ్యులకు తెలియజేయాలని వివరించారు. రాబోయేది వేసవికాలం కావున నీటిని తక్కువగా వాడి నీటిని పొదుపుగా వాడినట్లయితే బాగుంటుందని సూచించారు.అనిత అమ్మబడి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వివరించారు.పాఠశాలలో గత వారం రోజులుగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు కాబడ్డి కోకో లాంగ్ జంప్ ధైర్యం రన్నింగ్ పోటీలు అబ్బాయిలు అమ్మాయిలు అందరికీ కూడా పోటీలు నిర్వహించడమైనది. అనంతరము విద్యార్థులందరికీ కూడా 300 పైగా బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్, హనుమంతరావు, ఝాన్సీ , సి పుణ్యవతి, లక్ష్మణ్, రవికుమార్, వెంకట్రావు, కరుణ, మహేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం గ్రామం లో పండుగుల కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన .. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





### రామచంద్రపురం గ్రామం లో పండుగుల కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన .. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్యమేవ- జయతే** పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ లు, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రసంగం అనంతరం ప్రారంభించి, లబ్ధిదారులకు పత్రాలు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారు... ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆర్డిఓ స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఏటీఎం, ఏవో,ప్రభుత్వ అధికారులు,పెనుబల్లి మండలం పార్టీ అధ్యక్షులు, పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు..లి

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకన్న ఆవిష్కరించిన చైర్ పర్సన్ షేక్ సాబేరా బేగం గౌస్

**సత్యమేవ జయతే - బొప్పాపూర్** బొప్పాపూర్ : ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సాబేరా బేగం గౌస్ గారిచే గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు బుక్స్ పెన్సిల్స్ అందజేశారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పొన్నాల తిరుపతిరెడ్డి, దారవత్ గణపతి ,గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గంట చిన్న లక్ష్మి, మర్రి నారాయణరెడ్డి, చిట్టి బాలయ్య, మేడిపల్లి రవీందర్, కొంగరి కృష్ణారెడ్డి, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, సుడిది రాజేందర్, మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు



# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు.....



**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు..గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ప్రభుత్వ విప్ తిలకించారు..ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గార్లతో కలసి అందజేశారు.

# జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## కండిషన్ వద్దు అర్హులందరికీ పథకాలు అందించాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సత్యమేవ జయతే –సంగారెడ్డి** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి... వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మాట్లాడారు.... ఈరోజుకు 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజలందరికీ గణతత్ర దినోత్సవ శుభాకాంక్షలు ... అన్ని జాతులను ఏకృతం చేసి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యాంగ ఉద్దేశం ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ భేషరతులు లేకుండా ఇవ్వాలి... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి...పథకాలకు షరతులు పెట్టి ఎగనామం పెట్టే పరిస్థితి చేయకూడదు...నేటి నుంచి ప్రారంభమయ్య పథకాల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు... కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, టి ఏ ఎన్ జి ఓ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్,



మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మ్యాకం విఠల్, మోహన్ రెడ్డి, ఖాజా ఖాన్,అశ్విన్ , ప్రభూ గౌడ్ తదితరులు ఉన్నారు...

# ఎ నా ఇసుక నా ఇష్టం ... " శింగనమల ఫైల్స్ " -ఆడియో టేబుల్ వలన బయటపడ్డ అసలు నిజాలు అడ్డొస్తే చంపేస్తామంటూ బెదిరింపులు,

**,-ఏం చేసుకుంటావో చేసుకో పో నన్ను ఏం చేయలేవు.**

**-ఓ ఎమ్మెల్యే అనుచరుడు**

**సత్యమేవ జయతే –సింగనమల**

- నా ఇష్టం నేను ఇసుక తొలుకుంటాం అంటు రెవెన్యు అధికారినీ బెదిరిస్తున్న శింగనమల ఎమ్మెల్యే అనుచరుడు.
- ఇసుక తవ్వకాలు చేస్తాం ఎమ్మెల్యే అనుచరులు,అయితే ఎంది అంటు అధికారి పై ఫైర్.
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీ పేరుతో ఇసుకాసురులు ఇలా రెచ్చిపోతున్న ఆడియో సోషియల్ మీడియాలో వైరల్.
- ఏకంగా ఫోన్లు చేస్తూ బెదిరిస్తూ ఇలా అధికారి ఉద్యోగానికి అడ్డం పడ్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీ అనుచరులు.
- వీళ్ళ పై చర్యలు తీసుకోవాలని అధికారులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు

**సత్యమేవ జయతే – భోపాల్** భోపాల్ : ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేయబడ్డారు డాక్టర్ మోహన్ లాల్ పాటిల్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఈ సమావేశంలో భారతదేశాన్ని గణతంత్ర దేశంగా మార్చడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సహకారం అనే అంశంపై వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. భదంత్ శరంకర్ జీ బుద్ధ వందనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సమావేశంలో శ్రీ దళిత బన్సోద్, రాందాస్ ఘోస్సే, రాము గబ్బియే, కైలాష్ వల్లే ప్రసంగించారు. రాధేశ్యామ్ పటేల్, ధనరాజ్ షెండే, ప్రకాష్ రణవీర్, దాదారావు చక్రనారాయణ్, అమ్జద్ సిద్ధిఖీ, విజయ్ నేమా, అజయ్ మిశ్రా, శైలేష్ పాల్, చింతామన్ పగారే, గణేష్ ఖోబ్రగడే, సందీప్ మాన్కర్, నరేంద్ర గడ్‌పాలే, పురుషోత్తం ధన్మేరియా, రాహుల్ మెష్రామ్, ఉమేష్ బగ్రాండె, ఉమేష్ బగ్రాండె. , ఈ సమావేశంలో వినోద్ వాస్నిక్, రత్నాకర్ మెంధే తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సందర్భంగా డాక్టర్ మోహన్ లాల్ పాటిల్ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. అంటే రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. ఈరోజు మనం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.




# 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన,అంబేద్కర్ సేన, షెడ్యూల్ కులాల పరిరక్షణ సంస్థ



**సత్యమేవ జయతే – కడప** కడప : ఈరోజు కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి 76వ గణతంత్ర దినోత్సవ జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా. అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్, దప్పెల్ల దేవదాసు మాట్లాడుతూ....స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయాలను అందించిన రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం పరిరక్షణతోనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని, ఏ సమాజానికైనా, ఏ దేశానికైనా వారి రాజ్యాంగమే వారికి జీవధాతువులాంటిదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంజేటి మాట్లాడుతూ..1947 ఆగష్టు 15న మనం స్వాతంత్ర్యాన్ని సముపార్జించినప్పటికీ కూడా భారతదేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాల ముందు నిలబెట్టిన విధానం మాత్రం రాజ్యాంగాన్ని ఆమోదించిన దినంగా భావించాలన్నారు. 26 నవంబర్, 1949న పార్లమెంట్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన దినంగా భావిస్తున్న సందర్భంలో భారత రాజ్యాంగ రచనకు అధ్యక్షత వహించిన మహనీయులు డా.బి.ఆర్. అంబేద్కర్. ప్రధానంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని మనందరం పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన, రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు,షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంజేటి నాగయ్య, అంబేద్కర్ సేన రాష్ట్ర కమిటీ నెంబర్ ఎన్, బి సాగర్ పాల్గొన్నారు.

# వంటగదిలో ఎలుకలు, బొద్దింకలు.. శ్రీచైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు

**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ రద్దు చేసింది. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. శ్రీచైతన్య విద్యాసంస్థలోని కిచెన్‌లో శుక్రవారం నాడు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్ని హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నారు. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తున్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండటంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు.సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్యమేవ జయతే –సంగారెడ్డి** సంగారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 76ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు జార్జ్ మాథ్యూస్... కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఏఎంసీ రాంచందర్ నాయక్, టిపిసిసిరాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంతకిషన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజు వెంకటరాజు సోహైల్ అలీ, అమీర్ బేగ్, ఉదయ్ భాస్కర్ మరియు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత



**సత్యమేవ జయతేకౌడిపల్లి** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండలం లోని రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల క్రితం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఇట్టి ఆట పోటీలకు రాయిలపూర్ మాజీ సర్పంచ్ కుర్మశేకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ లు సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాయిల పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, సంతోష్,నర్సింలు, రాజేశ్వరరావు, వెంకటేష్, యువకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**సత్యమేవ జయతే న్యూస్ /నర్సాపూర్**1. నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్న సీఎం కప్ టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది. 2. వెల్దుర్తి మండలంలోని ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు (అర్హులైన లబ్ధిదారులందరికీ) పథకాలను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.3. వెల్దుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, %అంబఱ% నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక : ఎక్కడుంది సమానత్వం?

**భాన్స్వాడ. వెంకటేష్.**




ఎక్కడుంది సమానత్వం?
స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏడేళ్లు దాటినా....
గణతంత్రమొచ్చి డెబ్బై ఆరేళ్ళు కావస్తున్నా....
చట్టాలు... న్యాయాలు ఎన్నున్నా...
రాజ్యాంగాలలో ఎన్ని సవరణలు జరుగుతున్నా ...
ఎక్కడుంది సమానత్వం?
ఒకపక్క .....
ల క్షా ధి కా రి కోటీశ్వరులవుతుంటే
మరోపక్క....మధ్యతరగతి వాడు కడు బీదవాడుగా మారుతున్నాడు....
ఎక్కడుంది సమానత్వం?
కాంట్రాక్టర్లు కోట్లు కుమ్మగొడుతుంటే....
కార్మికుడు కర్షకుడు కూకోటీశ్వర్లు కార్లలో తరుగుతుంటే....
సామాన్యుడు కాళ్ళరిగేలాగా తిరుగుతున్నాడు...
ఎక్కడుంది సమానత్వం?
ఉన్నోడు తరతరాలకోసం తరగనంత ఆస్తి సంపాదిస్తుంటే...
లేనోడు తలతాకట్టు పెట్టి బతుకీడుస్తున్నాడు.....
డబ్బున్నవాడికి ఒకన్యాయం....
లేనోడికి మరో న్యాయం....
డబ్బున్నోడికి ఒక వైద్యం...
లేనోడికి మరో వైద్యం...
ఎక్కడుంది సమానత్వం?
చనిపోయాక పూడ్చిపెట్టే బొందలో తప్ప ...
చనిపోయాక కాల్చివేసిన బూడిదలో తప్ప....
ఎక్కడుంది సమానత్వం?

**మీ...**
**భాన్స్వాడ. వెంకటేష్**
**జర్నలిస్ట్, సమాజ సేవకుడు .**
**జగద్గిరిగుట్ట, హైదరాబాదు.**
**9993911789.**

సత్యమేవ జయతే



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి







**సత్యమేవ జయతే-దుబ్బాక** సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ఎ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్ల జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.....

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన పాఠశాల

## ప్రధానోపాధ్యాయుడు  నాగిరెడ్డి



(సత్యమే జయతే):వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వేల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవంలో ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది  జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడుపట్లోళ్ల సంగమేశ్వర్  మాట్లాడుతూ విద్య గురించి, రాజ్యాంగం గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల గేమ్స్, నాట్య ప్రదర్శన, డాన్స్ ప్రోగ్రామ్స్, పోతరాజుల సన్నివేశం, గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంగన్న, సంతోషం స్వామి, రాజు పటేల్, మాజీ ఎంపిటిసి తమ్మలి శ్రీశైలం,విద్య కమిటీ చైర్మన్ కళ్యాణి, నాగరాజు, గోపాల్, కుమ్మరి అనిల్, పొల్ల రామన్న, ఖాజా మియా, పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, సాయి నీల, శ్రీదేవి, విజయరావ్, శ్రీనివాస్, ఆంజనేయులు, చంద్రశేఖర్, లింగం, గంగాధర్, వెంకట రామలక్ష్మి, చంద్ర ప్రకాష్, మనోహర్ పి ఇ టీ, సాయిలు, కీర్తి, లవకుశం,గ్రామ పెద్దలు గ్రామ యువకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

### మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ



**సత్యమేవ జయతే – సూర్యాపేట** సూర్యాపేట : మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి భారత దేశ ప్రజలందరికీ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. గాజుల పున్నమ్మ గారు త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి. భారతదేశ ప్రజలని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భిన్నత్వంలో ఏకత్వం భారత రాజ్యాంగం అని అన్నారు మహిళల హక్కుల కోసం భారత రాజ్యాంగంలో అనేక చట్టాలను పొందుపరిచారని. దేశ ప్రజలందరికీ సమాన హక్కు స్వేచ్ఛ స్వప్రవతత్వం ఉండాలని. ప్రపంచ దేశాల రాజ్యాంగం కంటే భిన్నమైనది మన భారత రాజ్యాంగం అని. కొనియాడారు. బహుజన రాజ్యాధికారం రావాలంటే. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పొలిటికల్ పవర్ ఇస్ ద మాస్టర్ ఆఫ్ కీ అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అన్నట్టు. పాలితులు కాదు నా ప్రజలు పాలకులు కావాలని అంబేద్కర్ గారు అన్నారు. ఈరోజు నేరేడుచర్ల పరిధిలోని  మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జై భారత రాజ్యాంగం.

# రెండు ఆటోలను ఢీకొట్టి లారీ బోల్తా.. ఏడుగురు దుర్మరణం



వరంగల్ : వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఐరన్ రాడ్లు ఆటోలపై పడ్డాయి. దీంతో ఆటోలు నుజ్జునుజ్జయ్యాయి. ఇనుప రాడ్లు మీద పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్ కాలు కూడా విరిగిపోయింది. ఇనుప రాడ్ల కింద మరికొందరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితానగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

# రేవంత్ పాలనలో ఇంటింటా సంక్షేమ





### రేవంత్ పాలనలో ఇంటింటా సంక్షేమ సంబరం..

### -కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమల్లోకి..

### ప్రజా పాలనతో తెలంగాణలో సంక్షేమ యుగం...లి


### -నీలంమధు ముదిరాజ్..

**సత్యమేవ జయతే- పటాన్చెరు** పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణలో ప్రతి ఇంటా సంక్షేమ సంబరం జరుపుకుంటున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను పురస్కరించుకొని చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులతో కలిసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి గడప ముందు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆదివారం నుంచి మరొక నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. రైతుకు పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఏటా రెండు విడతలుగా 12 వేల రూపాయలు అందించేలా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు లబ్ధి చేకూర్చేలా నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రిమండలికి తెలంగాణ ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం,



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** ప్రజాపాలన కార్యక్రములో భాగంగా ఈ రోజు  పుల్కల్ మండలం ఐసోజీపేట గ్రామంలో  రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు  వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు శ్రీ దామోదర రాజానర్సింహా గారు లబ్ధి దారులకు మంజూరు పత్రాలు అందజేసారు అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం కల్పించాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసారం నేడు ఈ గ్రామంలో 123 మంది  ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో 1992లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిరుపేద కుటుంబాలకు 200 ఎకరాలు భూ పంపిణీ  కార్యక్రమం చేపట్టడం జరిగింది, అదేవిధంగా 168 కోట్లతో సింగూర్ కెనాల్ సిమెంట్ లైనింగ్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయి అన్నారు. నియోజకవర్గంలో విద్యా వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి  నేటితరం విద్యార్థులు ప్రయోజలకులు కావాలనే  సంకల్పంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.  ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ డి ఓ జ్యోతి, ఆర్డీవో పాండు, జిల్లా పరిచయంతి అధికారి సాయిబాబా, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**సత్యమేవజయతే నారాయణఖేడ్** 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శంకరంపేట్(ఏ) మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో  జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, బూత్కూరి లింగయ్య, మాజీ వైస్ ఎంపీపీ రమేష్,  సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాఘవులు, మాజీ ఎంపీటీసీలు దత్తు, యాకూబ్, కో ఆప్షన్ వ్యాధుల, మాజీ సర్పంచులు  ఉత్తలూరు శంకర్ గౌడ్, చీలపల్లి ప్రకాష్, వీరోజీపల్లి రవీందర్, మూసాపేట నర్సింలు సెట్, బద్దారం విట్టల్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య,  నాయకులు బూత్కూరి సుభాష్, నీలకంటి విట్టల్,  విట్టల్ నాయక్, రజనీకాంత్, నాందేడ్ దుర్గయ్య, నాందేడ్ నాగరాజు, మంగలి శ్రీనివాస్, నాందేడ్ పాండు, నాందేడ్ సురేష్, భూమిరెడ్డి, రామ్ రెడ్డి, నాందేడ్ సాయిలు, భూపతి పండరి, విట్టల్, అశోక్, లోక కిషన్,  సాయిలు, పులి సాయిలు, ఆగమయ్య, కోటన్న, రహుజా నాయక్, మంగలి రాములు, లక్ష్మయ్య, దుర్గేష్, సంగ్రాం, చాంద్ పాషా, రేకల శ్రీనివాస్, పుత్తూరు విట్టల్, సంఘరి సతీష్, ఉప్పరి రమేష్, ఉప్పరి శ్రీనివాస్, మామిడి మహేష్, చిన్నకట్ట మల్లేశం, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.




## వట్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్      రూ .11.5 కోట్లు మంజూరు.







### -దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.

### ఎఫిబ్రవరి కి వరకు ఆసుపత్రిని, సిబ్బంది క్వార్టర్లను సిద్ధం చేయాలి.

**సత్యమేవ జయతే -వట్ పల్లి** సంగారెడ్డి జిల్లాలోని వట్ పల్లిలో అసంపూర్తిగా ఉన్న కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడానికి సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి రూ. 11.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్  అన్నారు. పునాదుల స్థాయిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ ఆసుపత్రి భవనం   వచె నెల ఫిబ్రవరిలో అందుబాటులోకి రావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వట్పల్లిలో ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. మంజూరు చేసిన నిధులతో ఆస్పత్రి భవనంతో పాటు, రోగులు సిబ్బంది విశ్రాంతిభవనాలు  నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వట్పల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో 30 పడకల తో పాటు ఐదు పడకల డయాలసిస్ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కమ్యూనిటీ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల పరిధిలోని వట్పల్లి, అల్లాదుర్గం, రాయికోడ్, రెగోడ్, న్యాల్కల్, తదితర మండలాలలో వైద్య సేవలు మెరుగుపడనున్నట్లు మంత్రి తెలిపారు. నాణ్యతతో కూడిన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మం

సత్యమేవ జయతే
సోమవారం 27 జనవరి 2025

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏట్ హోమ్.

### -కార్యక్రమానికి సరైన జిల్లా ఉన్నతాధికారులు, పాత్రికేయులు.





**సత్యమేవ జయతే -సంగారెడ్డి** 76వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం కలెక్టర్ వల్లూరు క్రాంతి క్యాంపు కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నతాధికారులు , పాత్రికేయులు పాల్గొన్నారు. అధికారులు పరస్పరం రిపబ్లిక్ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహపూరిత వాతావరణంలో ఎట్ హెూం కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు పలు సంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు.
అనంతరం అధికారులకు తేనీరుతో పాటు అల్పాహారం ను క్యాంపు కార్యాలయం సిబ్బంది అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా అధికారులు ,పాత్రికేయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ గ్రామంలో మందు అమ్మితే 60 వేల జరిమానా.. చెప్తే 10 వేల నజరానా

సత్యమేవ జయతే-కామారెడ్డి కామారెడ్డిజిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామస్థులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. పోతాయిపల్లి గ్రామస్థులు తమ గ్రామంలో మద్యనిషేధం విధిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో బెల్టుషాపులు ఎక్కువటం వల్ల యువకులు, రైతుకూలీలు మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోతున్నారని.. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్న విషయాలను పరిగణలోకి తీసుకుని.. మద్యనిషేధం విధిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ మద్యనిషేధ తీర్మానం.. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని తెలిపారు. అయితే.. ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి రూ. 60 వేల జరిమానా విధిస్తామని తీర్మానం చేశారు. అంతే కాదండోయ్.. మద్యం విక్రయిస్తున్న వారిని గుర్తించి గ్రామపెద్దలకు సమాచారమిచ్చిన వారికి.. రూ. 10 వేల నజరానా కూడా అందించనున్నట్టు ప్రకటించారు. కేవలం తమ గ్రామంలో మద్యనిషేధమే కాదు.. సమీప గ్రామాలకు చెందిన వ్యక్తులు పోతాయిపల్లితో పాటు గ్రామ శివార్లలో మద్యం సేవించటాన్ని కూడా అంగీకరించమని తెలిపారు. అలా ఎవరైనా మద్యం సేవిస్తే వారికి కూడా రూ. 5 వేల జరిమానా వేయాలని తీర్మానించారు. తీర్మానం అయితే.. వినేందుకు బాగానే ఉంది కానీ.. అమలు ఎలా జరుగుతుందన్నది చూడాలి. ఇలా గతంలోనూ చాలా గ్రామాల్లో మద్యనిషేధ తీర్మానాలు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే.. తీర్మానం చేసిన కొన్ని రోజులు చాలా సీరియస్‌గా తీసుకుని ఎవ్వరూ మద్యాన్ని ముట్టకుండా జాగ్రత్తగా ఉంటారు. కానీ.. కొద్దిరోజుల తర్వాత మందుబాబులు మెల్లిగా.. తమ పని తాము కానిచ్చేస్తుంటారు. ఊర్లో అమ్మకుండా అయితే జాగ్రత్తలు తీసుకుంటారు కానీ.. తాగకుండా ఎవరు మాత్రం ఎలా ఆపగలరు. గ్రామపెద్దలో, ఇంకెవరో ఎంత చెప్పినా, ఇంకెంత కట్టడి చేసినా.. మనలో ఆ మార్పు వచ్చే వరకు ఎలాంటి లాభం ఉండదు. పట్టి పట్టి పంగనామాలు పెడితే.. పక్కకుపోయి తుడిచేసుకున్నారన్న సామెతలా మారిపోతుంది.

## పథకాల అమలులో ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయరాదు.

### పథకాల అమలులో ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయరాదు.

### ౧-టి జి ఐ సి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి హెడ్డింగ్



**సత్యమేవ జయతే . కొండాపూర్ ప్రతినిధి**మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను టీజీఐఐ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డిగారు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. లబ్ధిదారులకు పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏ పథకాలు అందకుండా మీసేవ చుట్టూ తింపినారు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు చేసినారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ప్రజపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు , కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి గారు, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మండలంలో ఆకర్షణీయంగా అక్షర స్కూల్





### మండలంలో ఆకర్షణీయంగా అక్షర స్కూల్

### ౨76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ౨జాతీయ జెండాను ఎగరవేసిన అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ హమ్మద

**సత్యమే జయతేవట్పల్లి** వట్టిపల్లి మండలంలోని అక్షర స్కూల్ లో 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వట్టిపల్లి లోని అక్షర హైస్కూల్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పిల్లలు నృత్యలతో, మిలిటరీ యూనిఫామ్ లో విద్యార్థులు చేసిన కవాతు చూపరులకు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు కనిపించింది ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.
పై విషయం పై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన బోధనతో పాటు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ఇలా మిలటరీ యూనిఫాంలో మిలటరీలో జరిగే విన్యాసాలను ప్రజలకు తెలియజేయడం కోసం మా యొక్క చిన్ని ప్రయత్నం చేసాం నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా విద్యార్థులు దేశ సేవలో ముందుకెళ్లాలని ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం వల్ల విద్యార్థుల్లో ఐక్యమత్యం పెరిగి దేశ సేవ చేయాలని ఆలోచన వస్తుంది అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది




### క్రీడలతో మానసిక ఉల్లాసం.

### కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహా రెడ్డి



**సత్యమేవ జయతే- కొండాపూర్ ప్రతినిధి**కీర్తిశేషు ముస్కు రామ్ గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం కొండాపూర్ మండల కేంద్రంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడా పోటీలు నిర్వహించడానికి రాంగోపాల్ రెడ్డి చిన్న నాటి బాల్య మిత్రుల బృందం ముందుకు రావడం జరిగింది. వారి ఆధ్వర్యంలోనే క్రీడామైదానంలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ క్రీడల తోటి మానసిక ఉల్లాసం శరీర వ్యాయామం పట్టుదలతో ఏకాగ్రత , ఓటమి గెలుపుకు తొలిమెట్టు అని భావించి ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

### ప్రాథమిక పాఠశాలలో ఘనంగా

### 76వ రిపబ్లిక్ డే వేడుకలు



**సత్యమేవజయతే-నాగల్ గిద్ద** నాగల్గిద్ద మండలంలోని ముక్టా పూర్ ప్రభుత్వ పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. జెండా వందనం తర్వాత పిల్లలు నృత్యలతో,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆటలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు లింగమేష్,రమేష్ సంగమేశ్వర్ మరియు గ్రామ పెద్దలు,గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్యమేవ జయతే – రంగారెడ్డి** రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి తలచుకొని, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం రాజ్యాంగ పీఠిక ను చదవడం జరిగింది. ఈ 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బాలాపూర్ గ్రామ పెద్దలు ఇబ్రాం సుధాకర్, ఎర్ర సురేందర్, గురువని నర్సింగ్, కిన్నెర ప్రవీణ్, గూడూరు నాగరత్నం, మాచర్ల శ్రీనివాస్, పోమాల భాను కిషోర్, క్యారగారి అరుణ్, కిన్నెర అనిల్, కొత్త రాజశేఖర్, పెద్దింటి నరేష్, ఎర్ర సాయి కుమార్, ఇబ్రాం పండు, మైలారం లక్ష్మమ్మ, స్వేరో నాయకులు మైలారం జగన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ. సిపిఐ



**సత్యమేవ జయతే -సదాశివపేట** సదాశివపేట : సదాశివపేట ఈరోజు సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజా పక్షం దినపత్రిక యొక్క క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ పేదల పక్షపాతి అయిన ప్రజాపక్షం పత్రిక కాలండర్ను ఆవిష్కరించడం ఎంతో సంతోషం పేదల గొంతుక మరియు పేదల సమస్యల పరిష్కారం పత్రిక ప్రధాన భూమిక పోషిస్తుంది అందరూ ఈ పత్రికను ఆదరించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుయండి షఫీ. సిపిఐ నాయకులు సాదిక్అలి. బుజ్జమ్మ .అనసూయ. లక్ష్మీ యాదమ్మ. శీను స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేసిన బి ఆర్ ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్ .



సత్యమేవ జయతే -బిఎస్ఆర్ వి నియోజకవర్గం ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్ గారు ప్రకటించిన విధంగా తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 5100,
రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రెండవ బహుమతిగా 2100 .....
1) మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని దిడ్డి నిఖిత 5100

2) రెండవ బహుమతి సాధించిన విద్యార్థిని ఉప్పరి సుజాత 2100

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతి అందజేసిన బి ఆర్ ఎస్ వి నియోజకవర్గం అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ విద్య కమిటీ చైర్మన్ విట్టల్ గౌడ్,గల్గొండ, సొసైటీ మాజీ చైర్మన్ మంగలి శంకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.....
పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్ లు మరియు పెన్నులు అందజేయటం జరిగింది.

## చిన్నారులకు బహుమతులు అందజేసిన మల్లికార్జున్ పాటిల్



(సత్య మేవ జయతే. మనూర్ నారాయణ ఖేడ్ )మనూర్ మండలంని తొర్నాల్ గ్రామంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ పాటిల్ గారి ఆధ్వర్యంలో చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు కలిసి ఆయనకు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు. టీయస్ ఎం.ఎల్.సి వారి వాలీబాల్ పోటీలు





**(సత్యమేవ జయతే మనూర్ నారాయణ ఖేడ్ )**ఈ సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో జరిగిన ఉపాధ్యాయుల వాలీబాల్ హెూరా హెూరి పోటీలో బోరంచ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు క్రీడా స్ఫూర్తి తో ఆడి రన్నర్ గా నిలిచారు....రెండవ బహుమతి వారిలో కే.రవికుమార్, పి డి సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడు విజయకుమార్, పండరి, విట్టల్ రెడ్డి, నారాయణ, రాజు, మల్లేశం లు పాల్గొన్నారు .సపోర్ట్ గా సి.హెచ్. నర్సప్ప, టి. సాయిబాబా, ఏ. జగదీశ్., మధుసూదన్ రెడ్డి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏం. మహేష్ కుమార్ వారికి అభినందిచారు...మొదటి స్థానం లో నారాయణఖేడ్.కాంప్లెక్స్
.రెండవ స్థానంలో బోరంచ..కాంప్లెక్స్ .మూడవ స్థానంలో తుర్కపల్లి.. .కాంప్లెక్స్






సత్యమేవ జయతే . కొండాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను %ు+××జ% చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డిగారు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. లబ్ధిదారులకు పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏ పథకాలు అందకుండా మీసేవ చుట్టూ తింపినారు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు చేసినారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ప్రజపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల ఎంపీడీవో,%ఎతీశీ,ఎజూశీ% పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు , కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి గారు, ఆత్మ కమిటీ చైర్మెన్ వై ప్రభు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మోమిన్ పెట్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్యమేవ జయతే -మోమిన్ పేట్** మోమిన్ పెట్ మండలంలోని చక్రంపల్లి ,దేవరంపల్లి, ఎన్కతల, టేకులపల్లి, గోవిందు పూర్, కాసులాబాద్ తదితరుల గ్రామాలలో 76వగణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో మూమిన్ పెట్ మండలంలోని అన్ని గ్రామాలలో మొత్తం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

## గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన "ఎట్ హెూమ్" కార్యక్రమం

## హాజరైన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పలువురు తెలంగాణ మంత్రులు







**సత్యమేవ జయతే -హైదరాబాద్** సీఎం గారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు , జూపల్లి కృష్ణారావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పొన్నం ప్రభాకర్ , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఉన్నతాధికారులు, త్రివిధ దళాలకు చెందిన సీనియర్ అధికారులు, పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, సంస్కృతి, క్రీడా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు రాజ్‌భవన్ చరిత్రలో తొలిసారిగా "గవర్నర్ ఎక్సలెన్స్" 2024 పేరిట నెలకొల్పిన అవార్డులను 'ఎట్ హెూమ్' కార్యక్రమంలో అందజేశారు.

ఆయా రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను దుశ్చర్ల సత్యనారాయణ గారు, అరెకపూడి రఘు,, దీప్తి జివాంజి, కృష్ణభారతి, ప్రొ. పాండురంగారావు గవర్నర్ గారి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

వివిధ రంగాల్లో విశేషమైన సేవలు అందిస్తున్న ధ్రువాంశ్ సంస్థ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ లు అవార్డులకు ఎంపిక కాగా వాటి ప్రతినిధులు అవార్డులను అందుకున్నారు. అలాగే, ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, "స్పెషల్ లైఫ్ టైమ్ అవార్డు"ను అందుకున్నారు.

## ప్రజా పాలన 4 సంక్షేమ పథకాలలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు








**సత్యమేవజయతేనారాయణఖేడ్** మనుర్ మండలంలోని దుదగొండ,నాగల్గిద్ద మండలం ఇరాక్ పల్లి,నారాయణఖేడ్ మండలం జూకల్,కల్హేర్ మండలం రాపర్తి,శంకరంపేట(ఏ) మండలం దానంపల్లి ఆయా గ్రామలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామని ప్రభుత్వం పదేళ్ల కాలం లో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి చూపించామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి చిప్ప చేతికిచ్చిన, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని,
రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని,ఇంకా కొంత మందికి కొన్ని సాంకేతిక కారణాల వలన కొంతమందికి అవ్వాల్సింది వారిని కూడా గుర్తించి తప్పకుండా రుణమాఫీ చేస్తామన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని. రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రోడ్లు అధ్వాన%శీ%గా తయారయినవి ఏ ఒక్క గ్రామానికి కి కూడా రోడ్లు సరిగ్గా వేయలేదు గ్రామాలలో మరియు తండాలలో తాగడానికి నీరు కూడా అందించలేదు గత ప్రభుత్వం ఎక్కడ కూడా విద్య మరియు వైద్య రంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని గత ప్రభుత్వం, కానీ మళ్ళీ బిఆర్ఎస్ నాయకులు నా పైన మరియు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు కానీ మేం వాల లాగా కాకుండా విమర్శలు ప్రతి విమర్శలకు పోకుండా కేవలం అభివృద్ధి పైనే దృష్టి పెట్టాం అని ఎమ్మెల్యే అన్నారు
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి %ఙజజ% ప్రధాన కార్యదర్శి ఆయా మండలాల ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు రాజు,విఠల్ రావు,ఆయా గ్రామ ప్రజలు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పూర్తిగా దెబ్బతిన్న శంకర్పల్లి ఫ్లైఓవర్

**-ఫ్లై ఓవర్ పై ప్రధాన రహదారి మొత్తము దెబ్బతిని కంకర తేలి గుంతలుగా ఏర్పడి వాహనదారులకు యాక్సిడెంట్లు అయి ఆసుపత్రులకే పరిమితమవుతున్న వాహనదారులు పట్టించుకోని సంబంధిత అధికారులు**



**సత్యమేవ జయతే -శంకర్పల్లి** దినదిన అభివృద్ధిలో చెందుతున్నటువంటి శంకర్పల్లి పట్టణముప్రస్తుతము శంకరపల్లి లో ఉన్నటువంటి రైల్వే ట్రాక్ పైన ఉన్నటువంటి ఫ్లైఓవర్ పూర్తిగా దెబ్బతిని కంకర తేలి గుంతలు ఏర్పడి వాన దారులకు లారీ డ్రైవర్లకు లారీలకు బస్సు డ్రైవర్లకు ప్రైవేటు బస్సులకు ఆర్టీసీ బస్సులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. వీరు ఒక్కరేకే కాక ద్విచక్రవాదారులు, మరియు సంబంధిత చుట్టుపక్కల గ్రామ ప్రజలు కూడా ఈ ఫ్లైఓవర్ పై వెళ్లేటప్పుడు దుమ్ము ధూళి కళ్ళల్లో పడి ముందు కనిపించక యాక్సిడెంట్లకు గురవుతున్నారు. దీని పట్టించుకునే నాథుడు కరువయ్యారా. చేవెళ్ల ఎమ్మెల్యే ఏం పని చేస్తున్నట్టు, శంకర్పల్లి ఎంపీడీవో ఎమ్మార్వో ఎంపీ ఓ వీర దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమని శంకర్పల్లి మున్సిపాలిటీ పలు కౌన్సిలర్ల ప్రజలు వాన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సత్యమేవ జయతే పత్రికకు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా. ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే తమ దృష్టికి తీసుకొని ఈ ఫ్లైఓవర్ మళ్లీ నూతనంగా నూతన అంగులతో రూపురేఖలు మార్చి వాహదారుల కష్టాలు తీర్చాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారు.

## గణతంత్ర దినోత్సవం పరేడ్ సంబరాలలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు నారాయణఖేడ్ శాసనసభ్యులు









**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ గ్రౌండ్ లో ఈరోజు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు

మొదటగా ఉదయం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు వారి వివిధ నాటకాలను,నృత్యాలను ప్రదర్శించారు అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులలో ఉత్తమ అధికారులను గుర్తించి వారికి బహుమతిని ప్రధానం చేసిన ఎమ్మెల్యే ఎంపీ వారికి అందజేశారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్య బృందం మరియు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారంశంకర్ సెట్, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాలుష్య కోరల్లో పల్లెలు





### -తరచూ రోగాల బారిన ప్రజలు
### ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి
### రాత్రి వేళల్లో పరిస్థితి మరీ అధ్వానం
### -పట్టించుకోని అధికారులు

ఱతినే తిండి విషయంలో శ్రద్ధ పెరిగింది. తాగే నీటి విషయంలో మరింత జాగ్రత్త పడుతున్నాం. ౧ –కానీ, పీల్చే గాలి విషయంలో మనకింకా ఆ స్పృహ రాలేదు. ౧–నిజానికి, తిండికన్నా, నీటికన్నా గాలినే మనం ఎక్కువగా వినియోగి స్తాం.ఱ అనుక్షణం ఆక్సిజన్ మన శరీరంలోని అణువణువుకూ అందాలి. ౧–అప్పుడే మనం సజీవంగా ఉండగలుగుతాం. సృష్టిలో జీవులకు, నిర్జీవులకు మధ్య తేడా అదే! మృత శరీరాల్లా కుళ్లిపోకుండా మనం మనగలుగుతున్నా మంటే అందుకు కారణం ప్రాణవాయువే. ఆ గాలి ఎంతగా ఱకాలుష్యమౌతోందంటే, అది మన మనుగడకే శాపంగా మారింది.

౧–విషవాయువుల్ని పీలుస్తూ మనకు తెలియకుండానే మనం మన ఆయుర్దాయాన్ని కోల్పోతున్నాం.

ఱమండలంలో మద్యం పరిశ్రమలు టైర్ల పరిశ్రమలు విషవాయువులు వెదజల్లుతున్న అధికార నాయకులు మాత్రం తమ తమ స్వార్థం కోసం లావాదేవీల కోసమే ఈ కంపెనీలకు పర్మిషన్లు ఇప్పించి ఇష్టానుసారంగా యధావిధిగా నడిచినట్టు కంపెనీల యజమానులకు సహకరిస్తున్నారు.

౧–లావాదేవీలు ముఖ్యమా ప్రజల ప్రాణాలు ముఖ్యమా అని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సత్యమేవ జయతే– కొండాపూర్ ప్రతినిధి**

రాత్రి పూట ఘాటైన వాసనలు.శ్వాస పీల్చుకొంటే ముక్కుపుటలు అదిరిపోయేలా వచ్చే దుర్వాసన వలన తరచూ ఆయా గ్రామాల ప్రజలు రోగాల పాలవుతున్నారు. అయినా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పలు పరిశ్రమలు విడుదల చేసే పొగతో పాటు, వ్యర్థ పదార్థాలను సైతం బయటకు కాలువల ద్వారా మల్లెపల్లి చెరువులోకి వదిలేస్తున్నారు.దీంతో గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేస్తే కలర్ మారిన రంగు నీళ్ళే వస్తున్నాయనీ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదీ కొండాపూర్ మండలంలోని తేర్పోల్, చెర్లగోపులారం, ఎదురుగూడెం గుంతపల్లి గ్రామాల ప్రజల పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి, తేర్పోల్, గొల్లపల్లి, గుంతపల్లి తదితర గ్రామాల్లో సుమారు నాలుగు మద్యం పరిశ్రమలు, పది టైర్ల పరిశ్రమలు ఉన్నాయి. మద్యం పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యం వల్ల చేనులో ఏమాత్రం పంటలు పండడంలేదని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు.టైర్ల పరిశ్రమల ఇతర ప్రాంతాల నుంచి టైర్లను తీసుకువచ్చి వాటిని కాల్చి ఆయిల్‌ను తీస్తారు.ఈ టైర్లను కాల్చేటప్పుడు ముక్కుపుటలదిరేలా భరించలేని దర్గంధం వస్తుందని చుట్టూ పక్కల గ్రామస్థులు చెబుతున్నారు.


పగలు, రాత్రీ అనే తేడా లేకుండా ఆయా పరిశ్రమలు యథేచ్ఛగా వ్యర్థ కాలుష్యాన్ని బయటకు వదులుతున్నాయి. దీంతో ఆ ఘాటైన వాసనలు పీల్చుకోలేక ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.రాత్రి వేళ్ళల్లో అయితే పరిస్థితి మరీ దారుణం.ఆ ఘాటైన వాసనలు రావడం ద్వారా నిద్రకూడా రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు చెప్తున్నారు. పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థ జలాలను కాలువల ద్వారా మల్లెపల్లి చెరువులోకి పంపిస్తుండడంతో చుట్టూ పక్కల భూములన్నీ నల్లగా మారి బీటలుగా ఏర్పడుతున్నాయి. కాగా ఈ టైర్ల పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోగాల పాలవుతున్నారు అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. మద్యం పరిశ్రమలు సాయంత్రం వేళలో విడుదల చేసే పొగ ద్వారా చిన్నచిన్న రేణువులు కంట్లోపడి కళ్ళు ఎర్రగా మారి వాహనాలు నడపడానికి ఇబ్బందిగా వుందని వాహనదారులు వాపోతున్నారు అధికారులు స్పందించి కాలుష్యాన్ని విడుదల చేసే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఈ తక్షిల పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**సత్యమేవజయతే–నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలంలోని జుజాల్ పూర్ శివారు లోని ఈ తక్షిల స్కూల్ లో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. జెండా వందనం తర్వాత పిల్లలు నృత్యలతో, మిలిటరీ యూనిఫామ్ లో విద్యార్థులు చేసిన కవాతు చూపరులకు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు చేసింది అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం ఉద్దేశించి కరస్పాండెంట్ శరత్ కుమార్ మాట్లాడుతు గణతంత్ర దినోత్సవ విశిష్టత చెబుతూ విద్యార్థులకు కావలసిన బోధనతో పాటు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన ఉండాలని అన్నారు ప్రిన్సిపాల్ అవికా శెట్టి మాట్లాడుతు స్వేచ్ఛ సమానత్వం,సౌభ్రాతృత్వం గురించి వివరించారు వీరితో పాటు ఈ వేడుకలలో వైస్ ప్రిన్సిపాల్ యువరాజ్ ,పియూటి శ్రీనాథ్ ఇతర అధ్యాపక బృందం,విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో నా అన్న పాల్గొంటే తప్పేంటీ.. సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు




సత్యమేవ జయతే–నారాయణపేట తెలంగాణలో నేటి నుంచి నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు నారాయణపేట జిల్లా చంద్రవంచ గ్రామం నుంచి ఈ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి.. తన సోదరుడు తిరుపతి రెడ్డి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనటంపై వస్తున్న విమర్శలపై స్పందించారు. తన అన్న ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పేంటీ అని అడగటమే కాదు.. బాజాప్తా పాల్గొంటాడు అని సందేశం ఇచ్చారు రేవంత్ రెడ్డి.

## ఆ ఘనత కూడా కాంగ్రెస్‌దే: సీఎం రేవంత్



**సత్యమేవ జయతే –హైదరాబాద్** ఆ ఘనత కూడా కాంగ్రెస్‌దే: సీఎం రేవంత్తెలంగాణను చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 80 వేల పుస్తకాలూ చదివిన కెసిఆర్ కు, అమెరికాలో చదువుకున్న కేటీఆర్ కు పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వాలని అనిపించలేదన్నారు. 'ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. వ్యవసాయానికి మాత్రమే ఉచిత విద్యుత్ కాదు.. పేదలకు కూడా ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్‌దే. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం' అని చెప్పారు....

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసిన బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**పతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్ ప్రకటించిన విధంగా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 5100,

రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రెండవ బహుమతిగా 2100 ఇవ్వడం జరిగింది.ఈ బహుమతులలో

మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని దిడ్డి నిఖిత 5100

రెండవ బహుమతి సాధించిన విద్యార్థిని ఉప్పరి సుజాత 2100

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతి అందజేసినారు.ఆ తర్వాత ఇప్పుడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు మరియు పెన్నులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ విద్య కమిటీ చైర్మన్ విట్టల్ గౌడ్,గాల్గొండ, సొసైటీ మాజీ చైర్మన్ మంగలి శంకర్, ఉపాధ్యాయ బృందం, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఎసిడిటీ?



**క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు.ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి.వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి.**



తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్.నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.



**ఛాతీలో మంట..**

ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవన శైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.

**నిర్ధారణ పరీక్షలు**

..పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

**తీవ్రతను బట్టి**

అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది.ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# మునగతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేసే మునగ ఎంతో మేలు చేకూరుస్తుంది. మునగలో ఫైబర్‌తో పాటు ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మునగాకులో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల కారణంగా శరీరంలో వాపు ప్రక్రియను ఇది నివారిస్తుంది. మునగ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను చక్కగా నియంత్రిస్తుంది.మునగ కాయలతో పాటు మునగాకులో ఆరెంజ్ కంటే ఏడు రెట్లు అధికంగా విటమిన్ సీ ఉంటుంది. అరటిపండులో ఉన్న పొటాషియం కంటే 15 రెట్లు అధిక పొటాషియం ఉంటుంది. ఇక మునగతో 300కు పైగా వ్యాధులకు చికిత్స అందించవచ్చని నిపుణులు చెబుతుంటారు. ఆస్తమా, ఆర్థరైటిస్, డయాబెటిక్ రోగులకు చికిత్సలో మునగను విశేషంగా వాడుతుంటారు. మునగాకులు ఒబెసిటీని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో తోడ్పడతాయి. మునగలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉండటంతో ఎముకల పుష్టికి ఇది మేలు చేస్తుంది. మునగలో ఎన్నో విటమిన్లు, మినరల్స్‌తో పాటు కడుపుబ్బరం వంటి జీర్ణాశయ సమస్యలనూ నివారించే ఔషధ గుణాలున్నాయి.

# అద్భుత ఫిజిక్ మీ సొంతం కావాలంటే..!

**బరువు తగ్గడం అనేది ఎంతో సంక్లిష్టమైన టాస్క్ అని చెబుతుంటారు. జీవన శైలి, ఆహారం పట్ల ఎంతో జాగ్రత్తగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించినప్పుడే బరువు తగ్గడంలో ఆశించిన ఫలితాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు ఎన్నో చిట్కాలు, పద్ధతులు అందుబాటులో ఉన్నా వ్యక్తులను బట్టి అందుకు అనుగుణమైన ప్రత్యేక ఫార్ములాను అనుసరించడం ద్వారానే వెయిట్ లాస్ లక్ష్యాలను అందుకోగలం.**



కొన్ని జీవనశైలి మార్పులు కొందరికి ఫలితాలనిస్తే అందరికీ అవే ఫలితాలు కనిపించాలని ఆశించలేం. బరువు తగ్గడమనేది ఆరోగ్యకరమైన పద్ధతులతో సధిస్తే అది ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. సమతులాహారంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక బరువును తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనే ఆరాటంలో భోజనం మానివేయడం, భోజనానికి భారీ విరామం ఇవ్వడం వంటివి చేయవద్దని చెబుతున్నారు.నిపుణుల సూచనలు లేకుండా మీరంతట మీరే ఉపవాసంతో గడిపితే జీవక్రియల వేగం మందగించి బరువు తగ్గడం అటుంచి ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక బ్రేక్‌ఫాస్ట్‌లో అధిక ప్రొటీన్‌లు ఉండేటా చూసుకోవడంతో మధుమేహం అదుపులో ఉండటమే కాకుండా, కడుపు నిండిన భావనతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటారు. బరువులు ఎత్తడం ద్వారా కండరాలు బలోపేతమై జీవక్రియల వేగం పెరుగుతుంది. దీంతో ఎక్కువగా తిన్నా శరీరంలో కొవ్వు పేరుకుపోవడం జరగదు. ఇక రోజుకు మూడు లీటర్ల నీరు తాగడం, తగినంత నిద్ర, భోజనం చేసిన తర్వాత కొద్దిసేపు నడవటం వంటివి పాటిస్తే అధిక బరువు సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# జపనీయుల డైట్‌తో ఫ్యాటీ లివర్ వ్యాధి నియంత్రణ



అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆహారంగా జపనీయుల డైట్ (%ఎముశ్రీష్ట ౯అజూం%) ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పలు వ్యాధుల నియంత్రణతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను జపాన్ డైట్ అందిస్తుందని చెబుతుంటారు. ఈ ఆహారం ద్వారా ప్రజలు ఫ్యాటీ లివర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు పేర్కొంది. పోషకాహార లోపంతో పాటు చురుకైన జీవన శైలి లోపించడంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు ఫ్యాటీ లివర్ డిసీజ్ బారినపడుతున్నారు.

జపనీయుల తరహా ఆహారం తీసుకుంటే సహజసిద్ధంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తాజా కూరగాయలు, పప్పుధాన్యాలతో కూడిన సమతులాహారంతో పాటు తక్కువ మోతాదులో తినడం జపనీయుల డైట్ ప్లాన్‌లో కీలకమని చెబుతున్నారు. తక్కువ మోతాదులో జపనీయులు మైండ్‌ఫుల్ ఈటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వారు తమ కడుపు 80 శాతం నిండగానే ఆహారం తీసుకోవడం నిలిపివేస్తారు. ఈ విధానం ఫ్యాటీ లివర్ డిసీజ్ ముప్పును నియంత్రించడమే కాకుండా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది.జపనీయులు అధికంగా కూరగాయలు తీసుకుంటారు. వీటిలో విటమిన్లు, మినరల్స్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో లివర్‌లో కొవ్వును నియంత్రిస్తాయి. రైస్, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలు అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు కరుగుతుంది. ఇక జపనీయులు ఆరోగ్యానికి మేలు చేసే గ్రీన్‌టీని అధికంగా సేవించడంతో పాటు షుగర్, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తక్కువగా తీసుకుంటారు.

సత్యమేవ జయతే



# జన్యు సమస్యలపై పోరాటం



షాలిని కేడియా.. ముంబైకి చెందిన ఆరోగ్య ఉద్యమకారిణి. ఫ్రాజల్ ఎక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు. తనో ఏకవ్యక్తి సైన్యం. నివాస సముదాయాల దగ్గరికి వెళ్లి.. మైకు పట్టుకుని నిలబడతారు. తాను చెప్పే మాటలు ఆలకించమని అభ్యర్థిస్తారు. 'ఎవరికి తెలుసు? మూడున్నర వేలమందిలో మీ బాబు ఒకడు కావచ్చు. నాలుగువేల మందిలో మీ పాప ఒకరు కావచ్చు. ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ ఎవరినైనా బాధించొచ్చు. ఆ లక్షణాలు తెలిస్తే.. చికిత్స సులభమే' అని మొదలుపెడతారు. అప్పటికే జనం గుమిగూడి ఉంటారు. చిట్టచివరి వ్యక్తి సందేహాన్ని కూడా తీర్చేశాకే అక్కడి నుంచి కదులుతారు షాలిని. ఆన్‌లైన్‌లోనూ ఆమె చురుగ్గా ఉంటారు. ప్రతి సామాజిక మాధ్యమాన్నీ సద్వినియోగం చేసుకుంటారు. ప్రెగ్నెన్సీ సమయంలో డీఎన్ఏ పరీక్ష చేయించడం ద్వారా ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ బయటపడుతుంది. ఇదో జన్యుపరమైన రుగ్మత. దీనివల్ల పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుంది. ముద్దముద్దగా మాట్లాడతారు. బెరుకు బెరుకుగా ఉంటారు. ఇట్టే కోపం, ఏడుపు వచ్చేస్తాయి. తానే స్వయంగా ఓ పన్నెండువేల మందికి పరీక్షలు చేయించారు శాలిని. ముప్పై రెండు సంవత్సరాల క్రితం శాస్త్రవేత్తలు ఈ జన్యు సమస్యను గుర్తించారు.

# చాంపియన్ సావిత్రి



ఆమె మైదానంలో కాలుపెడితే.. మూడు క్రీడల చాంపియన్. ఒడ్డున నిలబడి తీర్పు చెబితే తిరుగులేని అంపైర్. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించడంలో కిటుకు తెలిసినఫిజికల్ డైరెక్టర్. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ కొత్త సావిత్రి.. ఆటలే ఆలంబనగా అనేకమంది విద్యార్థినుల జీవితాలు మార్చారు.ఆమె రాకెట్ పడితే ప్రత్యర్థులకు చెమటలే. సింగిల్.. డబుల్స్.. మిక్స్‌డ్ డబుల్స్.. ఫార్మాట్ ఏదైనా సక్సెస్ మాత్రం కొత్త సావిత్రిదే. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు సావిత్రి. యాభై ఆరేండ్ల నడి వయసు ఆమెకు అవరోధమే కాదు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో ఉద్యోగంలో చేరిన సావిత్రి.. అక్కడే డిగ్రీ కాలేజీ పీడీగా ప్రమోషన్ పొందారు. తనకు బాల్యం నుంచీ ఆటలంటే ఇష్టం. మూడు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించారు.షటిల్, బ్యాడ్మింటన్,టెన్నిస్‌లో ఎన్నో పతకాలు సాధించారు. ఇతర దేశాల్లో కూడా సత్తా చాటారు. భర్త సుధాకర్‌రెడ్డి షటిల్ కోచ్ కావడం తనకు కలిసొచ్చిన అంశం. టర్కీ, డెన్మార్క్, దుబాయ్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా.. క్రీడాకారిణిగా సావిత్రి తిరగని దేశం లేదు. ఆడని మైదానం లేదు. తన సర్వీసులో.. ఏకంగా ఐదు వేల మంది విద్యార్థినులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించారు. ఆ జాబితాలో.. పాల్వంచ కస్తూర్బాగాంధీ కాలేజీ ప్రిన్సిపల్ తులసి కూడా ఉన్నారు.తొలి లేడీ అంపైర్‌జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు రిఫరీ ఉండాల్సిందే. వారినే అంపైర్ అనీ అంటాం. రిఫరీ ఎంపికకు ఓ పరీక్ష ఉంటుంది. సావిత్రి ఆ వడపోతలో ఉత్తీర్ణత సాధించి..
రాష్ట్రంలోనే తొలి మహిళా రిఫరీగా నియమితులయ్యారు. గత ఏడాది.. గోవాలో జరిగిన షటిల్ టోర్నమెంట్‌లో చాంపియన్‌షిప్ కూడా సాధించారు సావిత్రి. సింగరేణి కాలేజీ ఆట మైదానం ఉదయం, సాయంత్రం విద్యార్థులతో కళకళలాడుతూ ఉంటుందంటే.. అదంతా సావిత్రి చొరవే. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, సానబట్టి, రత్నాల్లా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. 'నాకు చాంపియన్‌షిప్ రావడం కంటే.. నా కాలేజీలో చదువుకున్న పిల్లలకు మంచి మంచి ఉద్యోగాలు రావడమే ఎక్కువ సంతోషంకలిగిస్తున్నది. ఈ రూపంలో ఎంతోమంది అమ్మాయిల జీవితాల్ని మార్చగలిగినందుకు సంతోషంగా ఉంది. నాకు చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టం. అందుకే మూడు ఆటల్లో చాంపియన్‌షిప్ సాధించాను' అని చెబుతారు ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి.

# లండన్‌లో.. ఇండియన్ ఫ్యాషన్ గురు!





అనుభవాన్ని మించిన బిజినెస్ ఐడియా ఉండదేమో. అప్పటికి ఆష్నీ షాకు ఇరవై నిండాయి. లండన్‌లో ఫిల్మ్ మేకింగ్ చదువుతున్నది. అంతలోనే తన పెండ్లి కుదిరింది. 'షాపింగ్ కోసం ఇండియా వెళ్లడం ఎందుకు? ఇక్కడే కొనేద్దాం' అనుకుంది. కానీ లండన్ వీధులన్నీ తిరిగినా భారతీయ డిజైనర్ వస్త్రాలు కనిపించలేదు. దీంతో ముంబై విమానం ఎక్కాల్సి వచ్చింది.
ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ కంపెనీ.. సబ్యసాచి స్టోర్‌లో షాపింగ్ చేయాల్సి వచ్చింది. వివాహ వేడుకలు పూర్తికాగానే ఆమె చేసిన మొదటి పని.. లండన్‌లోని నాటింగ్ హిల్స్ ప్రాంతంలో ఆష్నీ అండ్ కో పేరుతో ఇండియన్ బ్రైడల్ బొటిక్ ప్రారంభించడం. తొలి రోజుల్లో చాలా ఇబ్బందులే పడింది.
ఆత్మవిశ్వాసంతో ప్రతి సవాలునూ ఎదుర్కొంది. మొత్తానికి వ్యాపారంలో నిలదొక్కుకుంది. ఇప్పుడు, తాను తొలుత షాపింగ్ చేసిన ముంబై మహానగర వీధుల్లోనూ ఆష్నీ అండ్ కో బొటిక్ తెరిచింది. నయాపైసా అప్పు చేయకుండా.. వ్యాపారాన్ని ప్రారంభించడం, విస్తరించడం తన ప్రత్యేకత.

# భారతమాతకు జేజేలు!



ఒకప్పుడు అది కరువు ప్రాంతం. ఏ ఉపాధీ ఉండేది కాదు. అలాంటి పరిస్థితులలో మహిళలంతా కలిసి తమ గెలుపు కథను తామే రాసుకున్నారు. కష్టపడి సంపాదించే ప్రతి రూపాయినీ జాగ్రత్తగాపొదుపు చేసుకోవడమే ఆర్థిక సాధికారతకు మార్గమని భావించారు.ఆ లక్ష్య సాధనలో భాగంగా.. భారతమాత మండల మహిళా సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. ఆ పరివారమే ఇప్పుడు దేశవ్యాప్తంగా 337 సంఘాలతో పోటీపడి ఉత్తమ మహిళా సమాఖ్య పురస్కారానికి ఎంపికైంది.
భీమదేవరపల్లి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత హనుమకొండ జిల్లాలో ఉంది. అప్పట్లో ఇక్కడ కరువు రాజ్యమేలేది. దీంతో ప్రతి ఇల్లూ ఓ అప్పుల కుప్పగా మారింది. స్థానికంగా ఉపాధి అవకాశాలూ నామ మాత్రమే. దీంతో పిల్లల్ని చదివించలేని పరిస్థితి. ఆడపిల్లలకు పెండ్లి చేయలేని పేదరికం. ఈ సమస్యకు పరిష్కారం వెతకడానికి మహిళలు నడుం బిగించారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో స్వయం సహాయ సంఘం(ఎస్‌హెచ్‌జీ)గా ఏర్పడ్డారు. గ్రామంలోని గ్రూపులన్నీ కలిసి గ్రామ సమాఖ్యగా%ౌా% గ్రామ సమాఖ్యలన్నీ కలిసి 'భారతమాత మండల మహిళా సమాఖ్య'గా రూపుదాల్చాయి. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 10 నుంచి 19 మంది సభ్యులు ఉంటారు. ఐదొందల మందితో మొదలైన భారతమాత మండల సమాఖ్య బలగం ఇప్పుడు ఆరువేలు దాటింది. 1139 ఎస్‌హెచ్‌జీలు, 49 గ్రామ సంఘాలుగా విస్తరించింది. సంఘం ఏర్పడిన తొలిదశలోనే.. ప్రతి సభ్యురాలు రోజుకు ఒక రూపాయి చొప్పున నెలకు రూ. 30 పొదుపు చేయడం తప్పనిసరి చేశారు. అందులో ప్రతిపైసా సమర్థంగా వినియోగించుకున్నారు. అవసరం ఉన్న మహిళలకు రుణంగా ఇచ్చారు. అప్పు తీసుకున్నవారు ఆ మొత్తాన్ని వ్యవసాయానికి, పిల్లల చదువులకు వినియోగించారు. క్రమంగా స్వయం ఉపాధివైపూఅడుగులు వేశారు. పాడి పరిశ్రమ, పిండి గిర్ని, కూరగాయల సాగు, టైలరింగ్, నూనె మిల్లు నిర్వహణ.. ఇలా ఆసక్తి ఉన్న వ్యాపార మార్గాన్ని ఎంచుకున్నారు. అందులో విజయం సాధించారు. నాలుగురాళ్లు వెనకేసుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచారు.

**ఆర్థిక సాధికారత..** పొదుపు సంఘాలు ఏర్పడిన కొత్తలో ఒక్కో గ్రూపునకు రూ.15 వేల బ్యాంకు రుణానికి మాత్రమే అర్హత ఉండేది. ఇప్పుడు ఆ మొత్తం సగటున రూ.23 లక్షలకు చేరింది. ఒక్కో సభ్యురాలికి సగటున కనీసం రూ.2 లక్షల బ్యాంకులోను అర్హత వచ్చింది. ప్రతి సంఘంలో మొదట్లో రూ.25 వేల కార్పస్ ఉండేది. ఇప్పుడది రూ.5 లక్షలకు చేరింది. ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రతి సంఘానికి రూ.22 వేల వరకు లోన్లు ఇస్తున్నాయి బ్యాంకులు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాల సదుపాయాన్ని కల్పించింది.దాన్నీ వినియోగించుకుంటున్నారు. రుణాల తిరిగి చెల్లింపు కూడా నూటికి నూరు శాతమే. సంఘాల ఆర్థిక నిర్వహణ పక్కాగా ఉంది.అన్ని వివరాలు డిజిటలైజ్ చేయడంతో ఈ సమాఖ్యకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సంఘాలు అందించిన పెట్టుబడితో లాభదాయకమైన పంటలు పండిస్తూ రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతంఅవుతున్నాయి. సమాఖ్య ఆధ్వర్యంలో.. 28 రైతు ఉత్పత్తి సంఘాలు, ఐదు పాడి ఉత్పత్తి సంఘాలు ఏర్పడ్డాయి. రెండు వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో 70 శాతం ప్రజలు పేదరికంలో ఉండేవారు. తాజా నివేదిక ప్రకారం ఇది 40 శాతం లోపే ఉన్నది.మహిళల చొరవతో సాధించిన అద్భుత విజయం ఇది. కాబట్టే నాబార్డ్, ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అందించే జాతీయ పురస్కారం దక్కింది. ఈ ఘనత కోసం 337 సంఘాలు తీవ్రంగా పోటీపడ్డాయి.

**అందరి సహకారంతో..** గతంలో పైసల కోసం అనేక కష్టాలు పడ్డాం. మా మండలంలో కూలీ కూడ సక్కగా దొరక్క పోయేది. అందుకే మేం పొదుపు చేసుకునే ఆలోచన చేసినం. అందరి కష్టంతో మా సమాఖ్య ఆర్థికంగా బల పడింది. ప్రతి మహిళకూ ఈ లాభాలు దక్కుతున్నాయి. సభ్యుల కృషి, ప్రభుత్వ చొరవ, అధికారుల తోడ్పాటుతోమా సమాఖ్య జాతీయ అవార్డుకు ఎంపికైంది.


**పోలు రజిత, సమాఖ్య అధ్యక్షురాలు**

**సంతోషంగా ఉంది..** క్రమం తప్పకుండా రుణాలు తిరిగి చెల్లిస్తున్నాం. అధికారుల సూచనతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. మా సభ్యుల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టాం.

# లక్కే.. లక్క గాజులు!







కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచన.. ఓ స్టార్టప్ ఏర్పాటుకు కారణమైంది. పది మందికి ఉపాధి మార్గమైంది. ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో హ్యాండ్ మేడ్ గాజులను ఇతర రాష్ట్రాలకూ సరఫరా చేస్తున్నది ఆమె. అంతేకాదు, వీహబ్ నేర్పిన వ్యాపార మెలకువలతో లక్క గాజుల తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లింది. అలా, సృజనలో తనకు తిరుగులేదని నిరూపించుకుంటున్నది నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉజ్మా బేగం. ఉజ్మా బేగం.. తెలివైనది. చురుకైనది. కష్టసుఖాలు తెలిసిన యువతి. డిగ్రీ వరకూ చదివింది. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ తన సొంతూరు. పెండ్లి తర్వాత, తన అత్తింటికి అండగా నిలవాలనుకుంది. ఇద్దరు పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు సరిపడేంత ఆదాయం సమకూరితే చాలన్నట్టు మొదలు పెట్టింది. గాజుల తయారీలో అపార అనుభవం ఉన్న మామయ్య దగ్గర శిక్షణ తీసుకుంది. క్రమంగా ఆ కళపై పట్టు సాధించింది. నలుగురికీ నేర్పగల నైపుణ్యమూ అబ్బింది. అప్పటినుంచి ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇచ్చేది. ఆ వ్యాపకాన్ని కొనసాగిస్తూనే.. ఎనిమిదేళ్ల కిందట లక్క గాజుల తయారీ యూనిట్ ప్రారంభించింది. ఆధునిక ఫ్యాషన్లకు దీటుగా, అతివలను ఆకట్టుకునే డిజైన్లకు ప్రాణం పోసింది. ఒకరిద్దరితో మొదలైన వ్యాపారం క్రమంగా పదిహేను మందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరింది. మరికొంతమంది పార్ట్‌టైమ్ సిబ్బందీ ఉన్నారు. తొలుత యూనిట్ నిర్వహణ సులభంగానే అనిపించినా.. ఆర్థిక సమస్యలు నిత్యం వెనక్కి లాగేవి. కొన్నిసార్లు ముడిసరుకు కొనుగోలుకు కటకట. కొన్నిసార్లు జీతాలకు ఇబ్బంది. ఏం చేయాలో తోచని పరిస్థితి. ఆ సంక్షోభ సమయంలో భర్త అండగా నిలిచారు. ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) సమకూర్చిన సొమ్ము దానికి తోడైంది. అలా కష్టాలు గట్టెక్కాయి. దీంతో ఉజ్మా బేగం నాణ్యత మీదే దృష్టిపెట్టింది.

**సృజనతో...**

కస్టమర్లు కొత్తదనాన్ని కోరుకుంటారు. ట్రెండ్స్ ఫాలో అవుతారు. ఆ నాడిని మనం పట్టుకోవాలి. సృజనతో మెరుపులు మెరిపించాలి. అప్పుడే, మనసులు గెలుస్తాం. మనుగడ సాధిస్తాం. కొత్త డిజైన్లు సృష్టించడంలో ఉజ్మాకు తిరుగులేదు. దీంతో ఆర్డర్లు పెరిగాయి. ఉత్పత్తి అధికమైంది. ఆ లక్క గాజులకు మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ మంచి గిరాకీ ఉంది. తన దగ్గర నేరుగా కొనే కస్టమర్ల సంఖ్యే దాదాపు ఐదొందలు. ఇక రిటెయిలర్ల ద్వారా కొనేవారు లెక్కలేనంతమంది. నిజంగానే ఆ లక్క గాజులు ఏ అంతర్జాతీయ శ్రేణి కారా□నాలోనో తయారు చేసినట్టు ఉంటాయి.

**వీహబ్‌తో దోస్తీ...**

'నా ప్రయాణంలో వీహబ్ సహకారం మరువలేనిది' అని చెబుతుంది ఉజ్మా. తొలి దశలో ఐకేపీ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే.. ఎదుగుతున్న దశలో వీ హబ్ నేనున్నానంటూ తోడైంది. ఆ అనుబంధమూ విచిత్రంగానే మొదలైంది. జిల్లా డ్వాక్రా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశానికి వీ హబ్ సీఈవో దీప్తి రావుల వెళ్లారు. అక్కడే ఉజ్మా ఆమెను సంప్రదించింది. ఆమె చురుకుదనం, ఉత్సాహం దీప్తికి చాలా నచ్చాయి. వీహబ్‌కు ఆహ్వానించారు. ఉజ్మా ఉత్సాహంగా హైదరాబాద్ ప్రయాణమైంది.. వీహబ్ ఓ స్ఫూర్తికేంద్రంలా కనిపించింది ఆమెకు. ఓరియెంటేషన్ సెషన్‌లో పాల్గొనడం ద్వారా వ్యాపారానికి అవసరమైన నిర్మాణ వ్యవస్థ, మార్కెటింగ్, ఫైనాన్స్ తదితర అంశాలపై అవగాహన వచ్చింది. ఆ సూత్రాలను తన యూనిట్‌కు అన్వయిస్తూ క్రమంగా విస్తరణ చేపట్టింది ఉజ్మా.



ఏపీ, తెలంగాణలోని ఔత్సాహిక మహిళలకు తరచూ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది ఉజ్మా. వారాల తరబడి ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడమనేది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారం. వ్యాపారానికి కూడా ఇబ్బంది. దీంతో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని భావిస్తున్నది. యూట్యూబ్ ఛానెల్ ప్రారంభానికి కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి కనుక అందుబాటులోకి వస్తే.. సాధారణ మహిళలు సైతం ఇంటి దగ్గరే కూర్చుని సొంతంగా గాజులను డిజైన్ చేసుకోవచ్చు. స్వయం ఉపాధిని పొందవచ్చు. 'ఏ మహిళకైనా సంపాదనతో ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆత్మగౌరవమూ పెరుగుతుంది. తోటి స్త్రీల కోసం నేను చేస్తున్న ప్రయత్నమూ అలాంటిదే' అంటుంది ఉజ్మా.